RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 140 పేజీలు - 08 శుక్రవారం 17 ఏప్రిల్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## మంత్రాలయం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- బొలెరోను ఢీకొన్న రెడీమిక్స్ వాహనం
- ప్రమాదంలో 8మంది మృతి..పలువురికి గాయాలు
- మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు



**తొలి అక్షరం/కర్నూలు,ఏప్రిల్ 16:** కర్నూలు జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మంత్రాలయం మండలం చిలకలడోన వద్ద బొలెరో వాహనం-రెడీమిక్స్ లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో 8 మంది మృతిచెందగా.. 13 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఎమ్మిగనూరులోని ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలంలోనే మిగతా2లో...

## మహిళా బిల్లుతో
# చరిత్ర సృష్టిద్దాం




- ఇందులో ఎలాంటి రాజకీయం లేదు ● 30 ఏళ్లుగా మహిళలు ఎదురు చూస్తున్నారు ● వారికి అవకాశం ఇవ్వడం మన బాధ్యత ● చట్టసభల్లోనూ వారి సత్తా చాటేలా చేద్దాం ● ఈ బిల్లు ఆమోదంలో నాకు క్రెడిట్ వద్దు ● ఏకగ్రీవంగా ఆమోదించే విపక్షాలకే దక్కుతుంది ● దీనిని విస్మరించే వారిని మహిళలు క్షమించరు ● ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తేవద్దు ● డీలిమిటేషన్‌తో దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు ● మహిళా బిల్లుపై పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 16:** మహిళా రిజర్వేషన్ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దు అని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ పార్టీకి అనుకూలం కాదు అన్నారు. దానికి రాజకీయ రంగు పూయవద్దు అన్నారు. ఎవరు బాధ్యులైనా, ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేశామన్నారు. ఈ బిల్లులను తీసుకువచ్చిన సక్సెస్ ట్రెజరీ బెంచ్‌లకు కానీ, మోదీకి కానీ దక్కదని, ఇది భారత ప్రజాస్వామ్యానికి దక్కుతుందని ఆయన అన్నారు. లోక్‌సభలో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు అంశంలో క్రెడిట్ ఎవరిదన్న దానిపై ఆలోచించరాదు అన్నారు. కావాలంటే మీరు క్రెడిట్ తీసుకోవచ్చు అని ఆయన ప్రతిపక్షాలకు చెప్పారు. ముందుగా 33 శాతం మంది మహిళలు ఇక్కడకు రావాలన్నారు. భారతీయ సోదరీమణులను నమ్మండి అని, వారి ఇంటెలిజెన్స్‌ను గుర్తించాలన్నారు. నారీ శక్తి వికసిత్ భారత్‌కు ఉపయోపడుతుందన్నారు. మనం తీసుకోబోయే నిర్ణయాన్ని మహిళలు వీక్షిస్తున్నారని, మన ఉద్దేశాలను కూడా గమనిస్తున్నారన్నారు.మహిళా రిజర్వేషన్ పక్రియను మరింత ఆలస్యం చేయవద్దు అన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లులతో ఏ రాష్ట్రాక్రి అన్యాయం జరగదు మిగతా2లో...

## దేశవ్యాప్తంగా మండుటెండలు

- అప్రమత్తంగా ఉండాలన్న ఐఎండి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 16:** దేశ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే భానుడు భగభగమండుతున్నాడు. మధ్యాహ్నం బయట తిరగా లంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మిగతా2లో...

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి


- ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామి
- ఇప్పడు ప్రపంచవ్యాప్తంగా మేడిన్ తెలంగాణ' మార్క్
- అమెరికా పెట్టుబడిదారులకు తెలయి చేయండి
- అమెరికన్ నేషనల్ వార్ కాలేజీ బృందంతో మంత్రి శ్రీధర్ బాబు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 16:** తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని అమెరికా పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. డ్రోన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అమెరికా 'నేషనల్ వార్ కాలేజ్' బృందంతో గురువారం మంత్రి సమావేశమ య్యారు. యంగ్ ఇండియా స్కిల్ మిగతా2లో...

## పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు

- మూడు వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశం.. విచారణ జూన్ 6కు వాయిదా



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 16:** పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన తొమ్మిది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేసిన కేసులో ఫిరాయింపుదారులుగా చెబు తున్న వాళ్లకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఫిరాయింపుదారులు కాదంటూ స్పీకర్ ఇటీవల ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై మూడు వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలంటూ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు మిగతా2లో...

## డీలిమిటేషన్‌పై కుట్ర రాజకీయాలు

- ఉత్తరాది దక్షిణాది అంటూ విభజన రేఖలు
- మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు



2లో



## తెలంగాణలో 17 నుంచి 26కు ఎంపిల సంఖ్య

- ఎపిలో 25 నుంచి 38కి పెరుగుదల
- డీలిమిటేషన్‌పై హోంమంత్రి అమిత్ షా వెల్లడి
- దక్షిణాదికి అన్యాయం జరగదని వివరణ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 16:** డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇది కావాలని చేస్తున్న ప్రచారంగా తిప్పికొట్టారు. ఏపీలో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి పెరుగుతాయన్నారు. తెలంగాణలో 17 నుంచి 26కు పెరుగుతాయని చెప్పారు. కర్ణాటకలో 28 నుంచి 42కు, తమిళనాడులో 39 నుంచి 59కి, కేరళలో 20 నుంచి 30కి సీట్లు పెరుగుతాయని చెప్పారు. దక్షిణాది జనాభా శాతం కంటే ఎక్కువ సీట్లు పెరుగుతాయని పేర్కొన్నారు. విపక్షాలు అవాస్తవాలు చెబుతూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ సంబంధిత బిల్లులపై మిగతా2లో...

## మరోమారు బిజెపి తెలంగాణ వ్యతిరేకత

- ప్రధాని మోడీ మొదలు తేజస్వీ వరకు అందరిదీ అదేతీరు
- మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 16 :** పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై భారతీయ జనతా పార్టీ నాయకులు మరోసారి తమ ద్వేషాన్ని వెళ్లగక్కారని, ఆ పార్టీ నేతలకు తెలంగాణ అస్తిత్వంపై గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటాన్ని భారత్ -పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇలాంటి అహంకార పూరిత, తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు పదే పదే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అమర వీరుల త్యాగాలను అవమానించడం అలవాటుగా మార్చుకున్నారని మండిపడ్డారు. స్వయంగా ప్రధానమంత్రి మోదీ నుంచి మొదలుకొని ఈరోజు పార్లమెంట్ సభ్యుడు తేజస్వి సూర్య వరకు ప్రతి ఒక్కరు తెలంగాణ వ్యతిరేకతను పదేపదే చాటుకుంటున్నారన్నారు. మిగతా2లో...



## రాజ్యసభ సభ్యులుగా సింఘ్వీ, వేం ప్రమాణం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 16:** తెలంగాణ నుంచి రాజ్యసభకు ఎన్నికైన అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి గురువారం పార్లమెంట్ భవనంలో రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలు, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, హక్కుల గురించి వాణి వినిపిస్తానని చెప్పారు. నరేందర్‌రెడ్డికి మంత్రులు సీతక్క, శ్రీహరి అభినందనలు తెలిపారు.

## తెలంగాణ అంటే అంత చులకనా తేజస్వీ

- వెంటనే క్షమాపణలు చెప్పాల్సిందే
- దీనిపై బిజెపి ఎంపిలు నోరు మెదపరా
- జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపాటు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 16:** తెలంగాణ ఉద్యమాన్ని ఇండియా-పాకిస్థాన్ విభజనతో పోల్చడంపై జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. మిస్టర్ తేజస్వీ సూర్య.. తెలంగాణ ప్రజల 6 దశాబ్దాల ఆకాంక్ష అంటే నీకు అంత చులకనా? ఎంత ధైర్యం ఉంటే ఇక్కడి మిగతా2లో...

# మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

అని, ఎవర్నీ వివక్షపూరితంగా చూడబోమన్నారు. అలాగే దక్షిణాదికి అన్యాయం అంటున్న వాదనలో కూడా వాస్తవం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో తనకు క్రెడిట్ అవసరం లేదని మోదీ అన్నారు. ఒకవేళ బిల్లు పాసైన తర్వాత.. ఎవరైనా కావాలంటే వారి పేరు, ఫోటో మీద ఫుల్ పేజీ యాడ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అందరి అచీవ్‌మెంట్‌గా చూడాలన్నారు. ఇది ఏ ఒక్క వ్యక్తి, లేదా రాజకీయ పార్టీకి చెందిన సక్సెస్ కాదన్నారు. కానీ ఒకవేళ మూడు దశాబ్దాల తర్వాత కూడా ఈ సంస్కరణ చేపట్టకపోతే, అప్పుడు ఆ లబ్ధి ఏ పార్టీకి దక్కదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించేవారు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. డీలిమిటేషన్ అంశంలో గ్యారెంటీ ఇవ్వనున్నట్లు ప్రధాని తెలిపారు. గ్యారెంటీ, ప్రామిస్ పదాలు వాడమంటే వాడుతానని, ఒకవేళ తమిళంలో దీనికి తగిన పదం ఏదైనా ఉందంటే దాన్ని కూడా చెబుతానని, మన ఉద్దేశం స్వచ్ఛమైందైతే, అప్పుడు పదాలతో ఆడాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించాల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు. పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయని వ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. 'పార్లమెంట్‌పై నాకు నమ్మకం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధాని పదవి దక్కింది. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమొద్దు. ఈ బిల్లు రాజకీయ పార్టీల కోసం కాదు.. మహిళల కోసమే అంటూ.. రిజర్వేషన్లు మహిళల హక్కు. 2029లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే మహిళలకు అన్యాయం జరిగినట్టవుతుంది. వికసిత్ భారత్ సాధనలో మహిళలదే కీలక పాత్ర. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ ఆలస్యం కాకూడదు. దీనికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. 'దేశమంతా ఒక్కటే.. ప్రాంతీయ భేదాలు ఉండకూడదు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాలూ సమానమే. ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే తేడా మాకు లేదు. చిన్న రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదు. దేశాన్ని ముక్కలు చేసే అధికారం మనకు లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాకు ఎలాంటి క్రెడిట్ అవసరం లేదు. అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం ప్రకటన చేస్తా. నా స్వార్థం కోసం బిల్లు అంటూ తప్పుడు ప్రచారం చేయవద్దు' అని మోదీ తన ప్రసంగంలో వివరించారు. ఈ బిల్లులతో దేశానికి సరికొత్త దశ, దిశను ఇస్తున్నాం. వికసిత్ భారత్ అంటే రోడ్లు, రైళ్లు, మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు. మహిళల స్వావలంబన కూడా ఉంటేనే అది సంపూర్ణ వికసిత్ భారత్ అవుతుంది. దేశ రాజకీయాల్లో, వికసిత్ భారత్ సాధనలో మహిళల పాత్ర కీలకం. మహిళలకు అవకాశమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. రాజకీయాల్లో తమ శక్తిని చాటేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. ఎవరికైనా అవకాశమిస్తేనే కదా.. వారి సామర్థ్యం తెలుస్తుంది. రాజకీయాల్లో సామర్థ్యం, అనుభవం ఉన్న మహిళలు పుష్కలంగా ఉన్నారు. దేశ ప్రగతిలో మహిళలకూ భాగస్వామ్యం కల్పించాల్సిందే. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు.. మహిళలకు మనం ఇస్తున్న కానుక కాదు. అది వారి హక్కు అని మోదీ వ్యాఖ్యానించారు. 2024 ఎన్నికల్లో వీటిని అమలు చేద్దామని మేం ప్రయత్నించినా సాధ్యం కాలేదు. 2029 ఎన్నికల్లోనూ రిజర్వేషన్లు ఇవ్వకపోతే మహిళలకు అన్యాయం చేసినట్లేనని అన్నారు. బిల్లును తీసుకురాగానే కొందరు విభజన రాజకీయాలు చేస్తున్నారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ మాట్లాడుతున్నారు. అలాంటి వారిని ప్రజలు ఇప్పటికే దూరం పెట్టారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం, ఉత్తరాది, దక్షిణాది అనే భేదభావం మాకు లేదు. ఏ ప్రాంతానికీ అన్యాయం జరగదని హామీ ఇస్తున్నాం అని మోదీ స్పష్టం చేశారు.

# డీలిమిటేషన్‌పై కుట్ర రాజకీయాలు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 16:** కాంగ్రెస్ మరోసారి దేశ విభజనకు కుట్రలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుఆరోపించారు. సౌత్, నార్త్ అంటూ కాంగ్రెస్ పెద్ద కుట్ర చేస్తోందన్నారు. డీలిమిటేషన్‌పై తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు పార్టీ కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు.గతంలో మహిళా బిల్లు అమలు చేయాలన్న రాహుల్‌గాంధీ.. ఇప్పుడెందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. నార్త్‌లో కాంగ్రెస్ పోయిందని.. త్వరలో సౌత్‌లో కూడా పోతుందంటూ వ్యాఖ్యానించారు. రేవంత్ ట్రాప్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రజలు పడరని.. సౌత్ ప్రజలు తెలివైన వారన్నారు. రేవంత్ రెడ్డి నార్త్ సౌత్ డివిజన్ రాజకీయాలు చేస్తున్నారంటూ టీబీజేపీ చీఫ్ మండిపడ్డారు. రీజినల్ పార్టీలు మాట్లాడుతున్నాయంటే ఏదో అనుకోవచ్చు.. కానీ కాంగ్రెస్ లాంటి జాతీయ పార్టీ ఇలాంటి మాటలు మాట్లాడటం సరికాదని తెలంగాణ బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు పేర్కొన్నారు. కేరళ కంటే తెలంగాణ జనాభా ఎక్కువ. కేరళలో 20 ఎంపీ సీట్లు ఉంటే.. తెలంగాణలో 17 మాత్రమే ఉన్నాయి. సీఎం రేవంత్ ముందు కేరళలో సీట్లు తగ్గించమని కోరాలి. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా జనాభా ఉన్న రాష్ట్రాల్లో తక్కువ సీట్లు ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ చేయాలని రాహుల్ గాంధీ కొత్త పార్లమెంట్ భవనంలోనే కోరారు. ఇప్పుడు 543 సీట్లలోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. దక్షిణాదిలో కుటుంబ నియంత్రణ పాటించడం వల్ల జనాభా తగ్గింది.. ఉత్తరాదిన పాటించలేదని రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి వితండ వాదం చేస్తున్నారు. జీఎస్‌డీపీ మీద సీట్లు పెంచమనడం సరైంది కాదు. లోక్‌సభలో పెప్పర్ స్ప్రే చేయాలనే ప్లాన్‌లో కాంగ్రెస్ ఉంది. రాహుల్ గాంధీకి మించి రేవంత్ జాతీయ నాయకుడిగా ఎదుగుతున్నారు. రాహుల్ గాంధీకి స్జబెక్ట్ తెలియక మాట్లాడటం లేదా? రేవంత్‌కు స్జబెక్ట్ ఎక్కువ ఉండి మాట్లాడుతున్నారా? డీలిమిటేషన్‌ను ముందు వ్యతిరేకించింది స్టాలిన్. రేవంత్‌రెడ్డి మాత్రమే దక్షిణాది, ఉత్తరాది అని వైషమ్యాలు సృష్టిస్తున్నారు. తెలంగాణలో 50 శాతం సీట్లు పెరిగితే.. యూపీలో 50 శాతం పెరుగుతాయి. దక్షిణాదిలో సీట్లు గతంలోనే తగ్గాయి.. ఇప్పుడు తగ్గుతున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుల గణన సక్రమంగా జరగలేదు. మా గల్లీలో ఎవరి ఇంటికీ ఎన్యూమరేటర్ రాలేదు. ఉత్తరాదిలో కాంగ్రెస్ లేదు.. దక్షిణాదిలో కూడా పోతుంది. దక్షిణాదిలో కాంగ్రెస్ కంటే భాజపాకే ఎక్కువ ఎంపీ సీట్లు ఉన్నాయి. దేశంలో ఎప్పుడూ ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఎన్నికల్లో లబ్ధి పొందడానికే అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ ఎన్నికల తర్వాత పెడితే యూపీ ఎన్నికలు అంటారు.. ఆ తర్వాత పెడితే తెలంగాణ ఎన్నికలు అంటారు. అందుకే వన్ నేషన్ వన్ ఎలక్షన్ వస్తే మంచిదని రామచందర్ రావు అన్నారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి



(మొదటి పేజీ తరువాయి)

యూనివర్సిటీతో స్కిల్డ్ వర్క్ ఫోర్స్ సిద్ధంగా ఉందని.. 15 నుంచి 30 రోజుల్లోనే అన్ని అనుమతులు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అమెరికాతో దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. టెక్నాలజీ, రీసెర్చ్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో సహకారాన్ని మరింత పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏరోస్పేస్ రంగం ఏటా సగటున 30 శాతం వృద్ధి నమోదు చేస్తోంది. ఎగుమతుల్లో 103 శాతం సీఏజీఆర్‌తో తెలంగాణ దూసుకుపోతోంది. రాకెట్ల నుంచి శాటిలైట్ల వరకు అన్ని ఉత్పత్తులపై 'మేడ్ ఇన్ తెలంగాణ' ముద్ర పడుతోంది. ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇప్పటికే తెలంగాణలో తమ కార్యకలాపాలు విస్తరించాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 1500కి పైగా ఎంఎస్ఎంఈలతో తెలంగాణ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదుగుతోంది. 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ టాప్ స్థానంలో నిలిచింది. వరుసగా ఐదు సార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం తెలంగాణ సాధించిన మరో విజయం.ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా దూసుకెళ్తున్న తెలంగాణలో

పెట్టుబడులు పెట్టేలా అమెరికా పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహించాలని, ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, ఏరోస్పేస్ కాంపోనెంట్స్, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్, సైబర్ సెక్యూరిటీ, స్పేస్ టెక్నాలజీ, ఏఐ ఇన్ డిఫెన్స్, శాటిలైట్స్ సిస్టమ్స్ అండ్ అడ్వాన్స్డ్ కమ్యూనికేషన్స్ లో రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఇక్కడి అనుకూలతలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పాలసీలు మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వివరించారు. రాకెట్ల తయారీ నుంచి అత్యాధునిక డ్రోన్ల వరకు, యుద్ధ విమానాల విడిభాగాల నుంచి శాటిలైట్ల వరకు... అన్నింటిలోనూ 'మేడిన్ తెలంగాణ' మార్క్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోందన్నారు. ఈ రంగంలో తెలంగాణ ఏటా 30 శాతానికి పైగా వృద్ధిని రేటును నమోదు చేస్తోందన్నారు. అలాగే... 2024-26 మధ్య కాలంలో ఎగుమతుల్లో 103 శాతం కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్(సీఏజీఆర్) నమోదయ్యిందన్నారు. లాక్హీడ్ మార్టిన్, బోయింగ్, సాఫ్రాన్, ఎయిర్ బస్, డస్సాల్ట్ ఏవియేషన్ తదితర ప్రపంచ దిగ్గజ ఏరోస్పేస్ కంపెనీలతో డీఆర్డీవో, భెల్, మిధాని, బీడీఎల్,ఆర్‌సీఐ, హాల్ తదితర కేంద్ర రంగ ప్రభుత్వ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఇవీ కాకుండా... ప్రిసిషన్ ఇంజనీరింగ్, డ్రోన్లు, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 1,500 కంటే ఎక్కువ ఎంఎస్ఎంఈలు 'తెలంగాణ బ్రాండ్'ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయన్నారు. ఫైనాన్షియల్ టైమ్స్ ఎఫ్ డీఏ ర్యాంకింగ్స్ ప్రకారం, ప్రపంచంలోనే అత్యంత 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వరుసగా ఐదుసార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును గెలుచుకుని 'గ్లోబల్ ఏరోస్పేస్ మ్యాప్'లో తెలంగాణ ఒక శక్తిమంతమైన కేంద్రంగా మారిందన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఏరో స్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు అవసరమైన ఎకో సిస్టంను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. టీజీ ఐపాస్ ద్వారా 15 నుంచి 30 రోజుల్లోగా అనుమతులు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఈ రంగానికి అవసరమైన 'రెడీ టూ స్కిల్ వర్క్ ఫోర్స్'ను అందిస్తున్నామన్నారు. పెట్టుబడులకు మాత్రమే కాదు, సాంకేతికత, పరిశోధన, తయారీ, నైపుణ్యాభివృద్ధిలో అమెరికాకు ఒక నమ్మకమైన దీర్ఘకాల వ్యూహాత్మక భాగస్వామిగా నిలిచేందుకు 'తెలంగాణ' సిద్ధంగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, అడ్వాన్స్డ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, స్పేస్ టెక్నాలజీ తదితర రంగాల్లో అమెరికా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలతో కలిసి పని చేస్తామన్నారు. 'తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, రాబోయే రోజుల్లో ఆ దిశగా అడుగులు వేస్తాం. అమెరికా,తెలంగాణ మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు చొరవ చూపుతాం' అని స్టేట్ డిపార్ట్ మెంట్ మినిస్టర్ కౌన్సిలర్ పాల్ నరైన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కెప్టెన్ ఫ్రాంక్ ఒకటా(నేవీ), రెనో బామ్‌ఫోర్డ్(డిఫెన్స్ సెక్యూరిటీ కోఆపరేషన్ ఏజెన్సీ), లెఫ్టినెంట్ కల్నల్ జాన్ కయాంగ్యాంగ్(ఆర్మీ), రెబెక్కా కింగ్(డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ), లెఫ్టినెంట్ కల్నల్ మైఖేల్ కూబ్(ఎయిర్ నేషనల్ గార్డ్), జోస్ సలాస్(డిఫెన్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఏజెన్సీ), టీజీఐఐసీ ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఐదుగురు మృతిచెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, బాలిక ఉన్నారు. కర్ణాటకలోని చిక్‌మంగళూరుకు చెందిన భక్తులు మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్రస్వామి దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు కుమార్ (60), దీపిక వీణ (35), సునీల్ (40), బెల్లి (3), పుట్టమ్మ (60), మీనాక్షి (50), తాయమ్మ (60), లోలాక్షిగా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన పట్ల విచారణ వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంపై ఏపీ మంత్రులు భరత్, జనార్దన్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు.

# దేశవ్యాప్తంగా మండుటెండలు

(మొదటి పేజీ తరువాయి)

దేశంలోని చాలా ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో 46 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. వడగాల్పుల కారణంగా జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రానున్న రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ ప్రజలకు కీలక సూచనలు చేసింది. వడదెబ్బలు తగిలే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. కేంద్ర ఆరోగ్య శాఖ గురువారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో.. 'ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడగాడ్పు లు తీవ్రతరం అవుతున్నాయి. వడదెబ్బల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండండి. వీలైనంత ఎక్కువ నీళ్లు తాగండి. ఎండలు ఎక్కువగా ఉన్న సమయంలో కష్టమైన పనులు చేయకండి. లైట్ కలర్ దస్తులు ధరించండి. తరచుగా విశ్రాంతి తీసుకుంటూ ఉండండి. వడదెబ్బ తగిలితే .. వెంటనే ఆ వ్యక్తిని చల్లని ప్రదేశానికి తరలించండి. నేలపై పడుకోబెట్టండి. నీళ్లలో తడిపిన బట్టను కప్పండి. చల్లని నీళ్లు తాగించండి. నీటి శాతం ఎక్కువగా ఉన్న ఆహారాపదార్థాలను అతడికి తినిపించండి' అని సూచించింది. ఏప్రిల్ 20వ తేదీ వరకు తెలంగాణ, రాయలసీమ, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వా డా, ఉత్తర కర్ణాటక, మధ్య ప్రదేశ్, విదర్భ, ఒడిశా, జార్ఖండ్, వెస్ట్ రాజస్థాన్‌లలో అత్యంత తీవ్రంగా వడగాడ్పులు వీస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. కేరళ, తమిళనాడు, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని సముద్ర తీర ప్రాంతాల్లో వేడి, పొడి వాతావరణ పరిస్థితులు ఉంటాయని వెల్లడించింది.

# తెలంగాణలో 17 నుంచి 26కు ఎంపిల సంఖ్య

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభలో చర్చ సందర్భంగా అమిత్ షా ఈ వివరాలు వెల్లడించారు. జనాభా గణన ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, కుల గణన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని , ప్రస్తుతం గృహ గణన పనులు జరుగుతున్నాయని, జనాభా గణన జరిగినప్పుడు కుల గణన కూడా చేర్చుతామని ఆయన చెప్పారు. మత ఆధారిత రిజర్వేషన్ల ఆలోచనను అమిత్ షా తిరస్కరించారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం ఆమోదయోగ్యం కాదని, మతం ఆధారంగా ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన చెప్పారు. రాజ్యాంగంలో అలాంటి అవకాశం లేదన్నారు. అఖిలేష్ యాదవ్ డిమాండ్లపై విమర్శలు చేస్తూ.. అఖిలేష్ యాదవ్ తన పార్టీ టికెట్లన్నీ ముస్లిం మహిళలకు ఇవ్వొచ్చని, ఆయన పార్టీకి ఎలాంటి సమస్యల ఉండదని, తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన అన్నారు.

# పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

నోటీసులో తెలిపింది. ఆ తర్వాత కౌంటర్లు దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశిం చింది. విచారణను జూన్ 6వ తేదీకి వాయిదా వేసింది. బీఆర్ఎస్ తరఫున ఎంపికై కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన దానం కడియం, శ్రీహరి, పోచారం శ్రీనివాసరెడ్డి, యాదయ్య, కృష్ణమోహన్ రెడ్డి, టి. ప్రకాశ్ గౌడ్, ఎ.గాంధీ, తెల్లం వెంకటరావు, సంజరుకుమార్, గూడెం మహిపాల్‌రెడ్డిలపై అనర్హత వేటు వేసేందుకు స్పీకర్ నిరాకరిస్తూ తీర్పు చెప్పారు. ఈ తీర్పులను సవాలు చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జి.జగదీశ్‌రెడ్డి, కె.పి.వివేకానంద, కె.సంజరు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సీహెచ్.ప్రభాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, బీజేపీ అసెంబ్లీ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పిటిషన్లు వేశారు. వీటిని హైకోర్టు చీఫ్ జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన బెంచ్ గురువారం విచారించింది.

# మరోమారు బిజెపి తెలంగాణ వ్యతిరేకత

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ఏర్పాటు పైన విషం కక్కుతూ బీజేపీ చేస్తున్న వ్యాఖ్యలను తెలంగాణ సమాజం గుర్తు పెట్టుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అనేది ఎవరి దయాదాక్షిణ్యాల వల్లనో, ఎవరి భిక్ష వల్లనో ఏర్పడింది కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. దశాబ్దాల పాటు సాగిన సుదీర్ఘ పోరాటం, వేలాది మంది యువకుల బలిదానాల ఫలితంగా ఈ గడ్డ విముక్తి పొందిందని గుర్తు చేశారు. అస్తిత్వం కోసం ప్రజలు చేసిన ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాన్ని దేశ విభజన లాంటి విషాదకర సంఘటనలతో పోల్చడం ద్వారా బీజేపీ తన కుసంస్కారాన్ని బయటపెట్టు కుందని విమర్శించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదని ఆయన హెచ్చరించారు. పార్లమెంటు సాక్షిగా తోటి ఎంపీ తెలంగాణపై విషం చిమ్ముతున్నా, అక్కడే ఉన్న ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండటం అత్యంత సిగ్గుచేటని కేటీఆర్ దుయ్యబట్టారు. కనీసం తెలంగాణ నుంచి ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ ఎంపీలు సైతం బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను ఖండించకుండా మౌనంగా ఉండడం దారుణం అన్నారు. తమ కళ్ల ముందే తెలంగాణను అవమానిస్తున్నా అడ్డుకోలేక పోయిన వీరు, ప్రజలకు ఏ ముఖం పెట్టుకుని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని భావిస్తున్న ఎంపీల వైఖరిని తెలంగాణ సమాజం గమనిస్తోందన్నారు. తెలంగాణను కించపరిచిన తేజస్వి సూర్య తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు బీజేపీ పార్టీ కూడా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని , లేకుంటే తేజస్వి సూర్య వ్యాఖ్యలే బీజేపీ అధికారిక విధానంగా భావించాల్సి వస్తుందన్నారు.

# తెలంగాణ అంటే అంత చులకనా తేజస్వీ

(మొదటి పేజీ తరువాయి)

పోరాటాన్ని అంతలా కించపరుస్తావు? అంటూ నిప్పులు చెరిగారు. ఆరు దశాబ్దాల వివక్షకు వ్యతిరేకంగా, ఆత్మగౌరవం కోసం చేసిన ఈ మహోద్యమాన్ని తక్కువ చేసి మాట్లాడటం అజ్ఞానానికి పరాకాష్ట అని విమర్శించారు. తెలంగాణ సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను కూడా తేజస్వీ సూర్య తన వ్యాఖ్యలతో అవమానించారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం రాజకీయ విమర్శ కాదని, తెలంగాణ అస్తిత్వంపై జరిగిన దాడి అని ఆమె అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఎవరు మాట్లాడినా సరే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీలపై కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ సమాజాన్ని అవమానించేలా మీ పార్టీ ఎంపీ మాట్లాడుతుంటే.. మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు? ఈ వ్యాఖ్యలను మీరు సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు. వెంటనే తేజస్వీ సూర్యతో క్షమాపణలు చెప్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడే సత్తా లేకపోతే, ఎంపీలుగా కొనసాగే అర్హత మీకు లేదని, వెంటనే పదవులకు రాజీనామా చేయాలని ఘాటుగా వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో ముడిపెట్టడం కేంద్ర ప్రభుత్వ పెద్ద కుట్ర అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మహిళల భుజాలపై తుపాకీ పెట్టి, డీలిమిటేషన్ బిల్లును కాల్చే ప్రయత్నం కేంద్రం చేస్తోందని ఆమె విమర్శించారు.

# చుక్క నీరు లేక 'చుక్కలు' చూస్తున్నాం

- చిలుకానగర్ చౌరస్తాలో మహిళల ఖాళీ బిందెల ప్రదర్శన



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్16:** వేసవి ఎండలు మండుతుంటే, మరోవైపు గొంతు ఎండిపోతోంది.గత 15 రోజులుగా చుక్క నీరు రాకపోవడంతో విసిగిపోయిన చిలుకానగర్ వాసులు చివరకు రోడ్డెక్కారు.గురువారం ఉదయం చిలుకానగర్ బస్తీ దవాఖాన వద్ద స్థానిక మహిళలు ఖాళీ బిందెలతో బైఠాయించి భారీ నిరసన చేపట్టారు. **నీరు లేక 15 రోజులు.. అల్లాడుతున్న జనం:** వంట చేసుకోవాలన్నా,తాగాలన్నా నీళ్లు లేవు. అధికారులు మా మొర ఆలకించడం లేదు అంటూ ఆందోళనకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.గత రెండు వారాలుగా నల్లా నీరు సరఫరా కాకపోవడంతో, ప్రైవేటు ట్యాంకర్లను ఆశ్రయించలేక, దూరం నుండి నీటిని తెచ్చుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మహిళలు వాపోయారు. **స్తంభించిన ట్రాఫిక్:** మహిళలు నడిరోడ్డుపై బైఠాయించి నినాదాలు చేయడంతో ఉప్పల్-చిలుకానగర్ మార్గంలో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి.వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి.సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మహిళలను సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.**తక్షణమే తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలి:** నీటి సమస్య పరిష్కారమయ్యే వరకు ఉచితంగా వాటర్ ట్యాంకర్లు పంపాలి. అధికారులు క్షేత్రస్థాయికి వచ్చి పైపులైన్ లోపాలను సరిదిద్దాలి అని వారు డిమాండ్ చేశారు.నీటి సమస్యను వెంటనే పరిష్కరించకుంటే ఈ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని, వాటర్ వర్క్స్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని మహిళలు హెచ్చరించారు. కనీసం తాగునీరు కూడా అందించలేని స్థితిలో పాలకులు ఉన్నారని వారు తీవ్రంగా విమర్శించారు.

# ఈనెల 19న ఉప్పల్ ప్రెస్‌క్లబ్ (పి అండ్ ఈ)డైరీ ఆవిష్కరణ

- ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు..ఏసీపీ వెంకట్ రెడ్డికి ఆహ్వానం
- వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో శ్రీరస్తు కన్వెన్షన్ లో వేడుక



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్16:** ఉప్పల్ (ప్రెస్ క్లబ్ (పి అండ్ ఈ)) 2026-27 నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముహూర్తం ఖరారైంది.ఈ నెల 19వ తేదీన ఉప్పల్ భగాయత్ లోని శ్రీరస్తు కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్న ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి మల్కాజ్గిరి ఉప్పల్ ఏసీపీ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. **ఏసీపీకి సాదర ఆహ్వానం:** గురువారం ప్రెస్ క్లబ్ (పి అండ్ ఈ) అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు ఏసీపీ వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు డైరీ ఆవిష్కరణ కార్యక్రమ ఆహ్వాన పత్రికను అందజేసి కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా కోరారు.ఇందుకు ఏసీపీ సానుకూలంగా స్పందిస్తూ, సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకమని ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.పాత్రికేయుల సంక్షేమం, ఐక్యతను చాటిచెప్పే విధంగా ఈ డైరీని రూపొందించినట్లు క్లబ్ అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ తెలిపారు.19వ తేదీన జరిగే ఈ వేడుకకు నియోజకవర్గంలోని పాత్రికేయులు,ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# బస్ షెల్టర్లు ఏర్పాటు చెయ్యాలని వినతి

**తొలి అక్షరం/ మేడిపల్లి/ ఏప్రిల్ 16:** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి, పీర్జాదిగూడ పరిధిలో బస్సు షెల్టర్ లను ఏర్పాటు చేయాలని పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆర్ వి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తుంగతుర్తి రవి డిపో మేనేజర్ శ్రీనివాసును కోరారు. బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 9వ డివిజన్ మేడిపల్లి, 10వ డివిజన్ పీర్జాదిగూడలో వరంగల్ హైవేపై ఉన్నాయని, ఈ ప్రాంతాలను నుంచి నిత్యం వేలాదిమంది బస్సుల్లో రాకపోకలు సాగిస్తారని, కాని ఇక్కడ బస్ షెల్టర్లు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రయాణికులు వడదెబ్బకు గురి కాకుండా బస్ షెల్టర్లను వెంటనే ఏర్పాటు చేయాలని తుంగతుర్తి రవి విజ్ఞప్తి చేశారు. ,ఈ రెండు డివిజన్ ల పరిధిలో శిదిలావస్థలో ఉన్న బస్టాప్ లను పునర్నిర్మించాలని, అప్పటివరకు ఆర్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాత్కాలిక బస్ షెల్టర్ లను ఏర్పాటు చేస్తామని తుంగతుర్తి రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమార్, సోమయ్య,నాగరాజు,శరత్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ మంత్రి...మా గోడు ఆలకించండి

- తొర్రూరు డివిజన్ జేఏసీ చైర్మన్ పసుపులేటి మధు
- తొమ్మిదో రోజుకు చేరిన ఆర్టిజన్ల సమ్మె..తొర్రూరులో నిరసన

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో-తొర్రూర్ ప్రతినిధి(సాంబ పస్తం),ఏప్రిల్16:** దశాబ్దాలుగా వెలుగులు పంచుతున్న మా జీవితాల్లో చీకట్లు నింపకండి విద్యుత్ శాఖ మంత్రి మా మొర ఆలకించి న్యాయం చేయాలి అని విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులు విన్నవించారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) పిలుపు మేరకు తొర్రూరు డివిజన్ పరిధిలో చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 9వ రోజుకు చేరింది.ఈ సందర్భంగా డివిజన్ జేఏసీ చైర్మన్ పసుపులేటి మధు మాట్లాడుతూ...మంత్రికి, యాజమాన్యానికి పలు విన్నపాలు చేశారు.**కనికరం చూపండి:** ఎన్నో ఏళ్లుగా అన్-మ్యాన్డ్, స్పాట్ బిల్లర్స్, పీస్ రేట్ వర్కర్లుగా చాలీచాలని జీతాలతో బతుకుతున్నామని, ప్రభుత్వం దయహృదయంతో తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. **చర్చల ద్వారా పరిష్కారం:** సమ్మెపై ముందస్తు సమాచారం ఇచ్చామని, లేబర్ కమిషనర్ చర్చలకు పిలిచిన తరుణంలో యాజమాన్యం ఇచ్చే బెదిరింపు నోటీసులకు ఎవరూ భయపడాల్సిన పనిలేదన్నారు. **ప్రధాన డిమాండ్లు:** ఆర్టిజన్లకు విద్యార్హతను బట్టి కన్వర్షన్ కల్పించాలని, అన్-మ్యాన్డ్ కార్మికులందరినీ రెగ్యులర్ పోస్టుల్లోకి తీసుకోవాలని మంత్రిని డిమాండ్ చేశారు. **యూనియన్ల తీరుపై ఆవేదన:**ఏళ్ల తరబడి జెండాలు మోసిన తమను ట్రేడ్ యూనియన్ నాయకులు పట్టించుకోకపోవడం దారుణం బాధాకరమని అన్నారు.మమ్మల్ని నడి సముద్రంలో ముంచకండి అని ఆవేదన వ్యక్తం చేశారు.మాకు భరోసా ఇచ్చి అండగా నిలిచే వారికే మా మద్దతు ఉంటుంది అని కార్మికులు స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ మచ్చ సతీష్,డివిజన్ కన్వీనర్ బంధారపు శ్రీను,కో-చైర్మన్ నాగరాజు,కో-కన్వీనర్లు రమేష్,ఖాజాబీ,కార్మికులు సునీల్ కుమార్, ఉపేందర్,చంద్రప్రకాష్,జ్యోతి,సంధ్య, సుభాష్,హరిప్రసాద్, శంకర్, అశోక్,రవికాంత్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# మాది పేరు మార్పు ఉద్యమం కాదు మాది పేరు చేర్పు ఉద్యమం

## లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు జాదవ్ రమేష్ నాయక్







**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 16:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు జాదవ్ రమేష్ నాయక్ మాట్లాడుతూ మేము చేసేది పేరు మార్పు ఉద్యమం కాదు కేవలం పేరు చేర్పు ఉద్యమం మాత్రమే అన్నారు కమ్యూనికేషన్ గ్యాప్ కారణంగా కొంచెం ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది మీడియా మిత్రులు దీనిని సమాజం కి తెలియచేయడానికి మీ వంతు కృషి చేయలి మాకుల భావసంగ్ బావా మ్యారమా భవానీ క్షేత్రం గురించి లంబాడీల ఐక్య వేదిక ఆధ్వర్యం లో జరుగుతున్న ఉద్యమము పేరు మార్పు ఉద్యమం కాదు కేవలం పేరు చేర్పు ఉద్యమం మత్రమే అని అన్నారు కొన్ని వార్తలు పుకార్ల వలన కొంచెం ఉద్రిక్తత వాతావరణం ఈ సారి మాకుల జాతర, మజీర్ హాట్ జాతర, మజ్జి దేవేర్ జాతర జరగడానికి కారణం పుకార్లు మాత్రమే అని కొట్టి పారవేశారు.ఈ రోజు మాకుల జాతర కు కానీ మాకుల గుడి కి కానీ లంబాడీలు కేవలం భావసంగ్ బావా ను మొక్కడనికి వస్తారు అలాగే మ్యారమా భవాని నీ మొక్కనికి వస్తారు కావున ఆ పేర్లను ఉన్న పేర్లకు అదనంగా చేర్చాలి అని మాత్రమే లంబాడీల ఐక్య వేదిక తరుపున పెరు చేర్పు ఉద్యమం చేస్తున్నాము అని తెలియచేశారు డోర్నకల్ నియోజక వర్గ ఇంచార్జ్ ప్రవీణ్ నాయక్ బానోతు, మహబూబాబాద్ జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షులు బాసు నాయక్ గుగులోత్, మరిపెడ మండల జనరల్ సెక్రటరీ దేవేందర్ నాయక్, మరిపెడ మండల కార్యదర్శి అశోక్ నాయక్, మరిపెడ మండల సాంస్కృతిక కార్యదర్శి ప్రభాకర్ నాయక్,మరిపెడ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ నవీన్ నాయక్, మరిపెడ మండల జాయింట్ సెక్రటరీ రాజేష్ నాయక్ భూక్యా పాల్గొన్నారు

# బాధితురాలికి అండగా ఎమ్మెల్యే రామచందర్ నాయక్ మానవతా హృదయంతో రూ.2.50 లక్షల ఎల్‌వోసీ మంజూరు

## నర్సింహులపేట మండలంలో దయా ధర్మాల ప్రతిరూపంగా నిలిచిన ప్రజానాయకుడు

## సహాయం అందడంతో బాధిత కుటుంబంలో కొత్త ఆశలు చిగురించాయి





**తొలి అక్షరం/నర్సింహులపేట, ఏప్రిల్ 16:** ప్రజల కష్టాల్లో అండగా నిలవడం నిజమైన ప్రజానాయకుడి లక్షణమని మరోసారి నిరూపించారు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్. మండలంలోని రూప్ల తండా శివారు ఎర్రచక్రుతండాకు చెందిన జటోత్ సునీత గత కొన్నిరోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి, ఆమెకు అవసరమైన శస్త్రచికిత్స కోసం రూ.2.50 లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించారు.గురువారం ఈ ఎల్‌వోసీని గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జాటోత్ రాజేష్ నాయక్ బాధితురాలి కుటుంబ సభ్యులకు అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రామచందర్ నాయక్ చూపిన దయ, సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి నాయకులు ఉండడం ప్రజలకు పెద్ద అదృష్టమని అభిప్రాయపడ్డారు. ఆర్థిక ఇబ్బందులతో చికిత్స ఆగిపోతుందనే భయంతో ఉన్న కుటుంబానికి ఈ సహాయం ఒక పెద్ద ఊరటగా మారిందని, ఇప్పుడు ఆమెకు సమయానికి వైద్యం అందే అవకాశం లభించిందని తెలిపారు.ఇలాంటి సంక్షోభ సమయంలో వెంటనే స్పందించి సహాయం అందించడం ద్వారా ఎమ్మెల్యే రామచందర్ నాయక్ ప్రజల పట్ల ఉన్న తన కట్టుబాటును మరోసారి చాటుకున్నారు. ఆయన నాయ కత్వంలో పేదలు, బలహీన వర్గాల ప్రజలకు అందు తున్న సహాయం ఎన్నో కుటుంబాలకు ఆశాకిరణంగా మారుతోంది. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, సేవా భావంతో ముందుకు సాగే ఆయన వైఖరి స్థానిక ప్రజల్లో విశేష గౌరవాన్ని తెచ్చిపెట్టింది.


# మండల స్థాయిలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమం



- మండల నోడల్ ఆఫీసర్ నరసింహమూర్తి

**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 16:** వరంగల్ల జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో విటమిటేగునకు నోడల్ ఆఫీసర్ గా నరసింహమూర్తి , మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీమతి కె అనురాధ మేడం , మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ రావుల హరీష్ రెడ్డి , మండల తాసిల్దారు రాజ్ కుమార్ , ఎంపీడీవో జి దయాకర్ , సబ్ ఇన్స్పెక్టర్ మహేందర్ , మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి రజిత , సిడిపిఓ ఐసిడిఎస్ మధురిమ , ఆఫీసర్ తన్వీర్ , నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ , ఇతర శాఖల మండల స్థాయి అధికారులు, గౌరవ సర్పంచులు ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సమాఖ్య సభ్యులు అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పుర ప్రముఖులు ఇట్టి మీటింగులకు భారీ సంఖ్యలో హాజరైనారు. ఈ నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి- ప్రగతి ప్రణాళిక మండల స్థాయి కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో ఒక ముఖ్యమైనటువంటి భాగం.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజలకు ప్రభుత్వ ప్రధాన పథకాలపై అవగాహన కల్పించడం.ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం.మండల స్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించడం వాటి అభివృద్ధికి ప్రాధాన్యతను నిర్వహించడం ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల పథకాలు మరియు సాధించిన పురోగతిని వివరిస్తున్నారు. అనంతరం సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలను నిర్ణయించుకుంటాము.





# హలో ఉద్యమకారుడా చలో తార్నాక



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 16:** ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉద్యమకారుల రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించుటకు ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తార్నాక లోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉద్యమకారుల విస్తృతస్థాయి సమావేశం శనివారం జరగనున్న ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోనే 33 జిల్లాల నుంచి ఉద్యమకారులు భారీ ఎత్తున తరలివచ్చి ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఈ సమావేశానికి 18వ తేదీన ఉదయం తొమ్మిదిన్నర గంటలకు తార్నాక చౌరస్తా నుండి ర్యాలీగా మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ వరకు వెళ్లి 10 గంటల నుండి ఈ సమావేశాన్ని ప్రారంభించి సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగుతుందని ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్సీ విజయశాంతి ఉద్యమ నాయకులు కోదండరాం మరికొందరు ఎమ్మెల్యేలు పాల్గొంటారని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఉద్యమ కారులను గుర్తించడానికి సబ్ కమిటీని త్వరగా వేయాలని ఇప్పటికే చాలా ఆలస్యమైందని ఎంతోమంది తొలి దశ మలిదశ ఉద్యమకారులు కనుమరుగైనారని ఇకనైనా ఈ ప్రభుత్వము స్పందించి ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం 25 వేల పెన్షన్ సౌకర్యం కల్పించి పదివేల కోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని గుర్తింపు కార్డులు ఇచ్చి బస్సులలో ట్రైన్లో ఉచిత సౌకర్యం కల్పించాలని జోగు అంజన్న ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు

# వేం నరేందర్ రెడ్డి ప్రమాణస్వీకారం

**● మహోత్సవానికి హాజరైన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**







**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 16:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నుండి నెక్కొండ మండల కేంద్రంలో నుండిఢిల్లీ లో వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రులు తో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేం నరేందర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని, ఆయన తన అనుభవంతో ప్రజా సమస్యలను పార్లమెంట్ లో సమర్థవంతంగా ప్రస్తావించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు.

# నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి


**● జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గజ్జల రామ్ కిషన్**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** రాష్ట్ర ఉద్యోగ,గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు నేడు(17.4.26)తలపెట్టిన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉద్యోగుల సమస్యల సాధనకై భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా చైర్మన్ గజ్జల రామ్ కిషన్ అన్నారు.ఈ సమావేశాన్ని విజయం చేయడానికి జేఏసీ అత్యవసర సన్నాక సమావేశం ఏర్పాటుచేసి ఉద్యోగుల సమస్యలనుసాధించేంత వరకు దశల వారి ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని,ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొని తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేయాలని జేఏసీ నేతలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ ఫణి కుమార్,జేఏసీ నాయకులు టి ఎస్ యు టి ఎఫ్ అధ్యక్షులు టి కుమార్ టి పి టి ఎఫ్ అధ్యక్షులు యు అశోక్ డి టి ఎఫ్ అధ్యక్షులు ఏ గోవిందరావు పి ఆర్ టి యు టి జి అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి క్లాస్ 4 అధ్యక్షులు సాంబయ్య,టి ఎన్ జీ ఓ యస్ కార్యదర్శి వేణుగోపాల్ కోశాధికారి సదానందం, పి ఆర్ టి యు టి జి జనరేట్ సెక్రెటరీ యల్ ఈశ్వర్, టి ఎస్ యు టి ఎఫ్ జనరల్ సెక్రెటరీ సి సుజన్ ప్రసాదరావు డి టి ఎఫ్ జనరల్ సెక్రెటరీ రాంరెడ్డి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు తాళ్లూరి లక్ష్మయ్యకి నివాళులు

**● అర్పించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి.**



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు తాళ్లూరి లక్ష్మయ్య దశ దిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళులు టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొణిజేటి బిక్షపతి, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి చల్లా శ్రీపాల్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మాహిపాల్ రెడ్డి, తాల్లూరి నర్సింహా స్వామి,మాజీ సోసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,గుంటుపల్లి ప్రభాకర్ రావు, మెట్టు నర్సింహా రెడ్డి, వజ్రాల శేఖర్ రెడ్డి, గరికపాటి కృష్ణ రావు,తదితరులు లక్ష్మయ్య చిత్రపటానికి పూలు వేసే నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.

# రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు: ఎస్సై మాలోత్ సురేష్




**తొలి అక్షరం /నర్సింహులపేట,ఏప్రిల్ 14 :** రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్ శాఖ అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా ప్రమాదకరమైన మలుపులు, బ్లాక్ స్పాట్స్ వద్ద హెచ్చరిక సూచిక బోర్డులను జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. నర్సింహులపేట పోలీసుల ఆధ్వర్యంలో రోడ్లకు అడ్డుగా ఉన్న చెట్ల పొదలను తొలగించి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు భద్రతలో ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, మరణాల రేటును నియంత్రించడం లక్ష్యంగా నర్సింహులపేట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో రోడ్ల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నర్సింహులపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రోడ్లపై అడ్డంగా ఉన్న చెట్ల పొదలను తొలగించడం ద్వారా ప్రమాదాలను తగ్గించే చర్యలుప్రమాదాలు జరుగు స్థలం నమ్మంగా వర్యుముతీసుకున్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన పెంపొందించినట్లు తెలిపినారు.

# ఎస్సీ కాలనీ సిసి రోడ్ పనులను ప్రారంభించిన బంజరుపల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరు పల్లి గ్రామం లో ఎస్సీ కాలనీ 1 లో ఎస్సీ కార్పొరేషన్ నిధుల నుంచి ఎస్సీ కాలనీలో నూతనంగా రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా బంజరుపల్లి సర్పంచ్ రమేష్ రాథోడ్ మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ నిధులు భాగంగా బంజేరుపల్లి కాలనీలో అభివృద్ధి ప్రదాత నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, పిసిసి మెంబర్ సోంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఆశీస్సులతో ఒకటో వార్డులో సీసీ రోడ్డు పనులను విజయవంతంగా ప్రారంభించి విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర సుజాత -రాజు, ఒర్రే మహేశ్వరి రాజు, ఊప్ప స్వామి, జనగాం వెంకటేశ్వర్లు,తడుగుల సాంబరాజు ఒరేయ్ బాబు మహేష్ మంకాల క్రాంతి,తడువుల వీరస్వామి,తడుగుల సునీల్ ఒర్రె వీరస్వామి, ఒర్రె స్వామితాళ్ల మొగిలి తల అశోక్,మంద రమేష్ తడుగుల వీరస్వామి, తాళ్ల సతీష్మాదాసి, విక్రం మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన పీసీసీ మెంబర్ సొంటి రెడ్డి రంజిత్ అన్న కి ప్రత్యేక హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ, ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్న వరంగల్ జిల్లా నేతలు.ఢిల్లీ లో వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్యులు సీతక్క,ఎంపీ కడియం కావ్య,మేయర్ గుండు సుధారాణి,శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డీ,కే ఆర్ నాగరాజు,తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ లు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని,ఆయన తన అనుభవంతో ప్రజా సమస్యలను పార్లమెంట్‌లో సమర్థవంతంగా ప్రస్తావించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ఆయన విశేషంగా సేవలందించాలని ఆకాంక్షించారు.

# రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి

**● శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు,మహమ్మద్ ఆయుబ్**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై ఢిల్లీ పార్లమెంట్ రాజ్యసభ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,మంత్రులు సీతక్క,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వివేక్ వెంకటస్వామి,వాకిటి శ్రీహరి,ఎంపీలు, ఎమ్మెల్సీలు సహచర ఎమ్మెల్యేలతో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి,ప్రజల ఆశయాల సాధనలో రాజ్యసభ సభ్యునిగా ఆయన సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షిస్తూ శుభాభినందనలు తెలిపారు.ఎమ్మెల్యే నాగరాజు తో కలిసి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్,టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు లు రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు వేం నరేందర్ రెడ్డి ఎన్నిక తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని,రాజ్యసభ వేదికగా రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పదివేల ఆర్థిక సహాయం అందించిన కందిమల్ల గోపాల్ రెడ్డి సర్పంచ్ నిర్నంల



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 16:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన గంగుల శశికళ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు పదివేల ఆర్థిక సహాయం అందించినారు. మాజీ సర్పంచ్ గంగుల వెంకటరెడ్డి వార్డు మెంబర్స్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగుల సహకార సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత మోటార్ సైకిళ్ల పంపిణీ



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 16:** తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల సహకార సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత మోటార్ సైకిళ్లను పంపిణీ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ ఛైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, చించోడు సర్పంచ్ శ్రీనివాస్ ,ఉప్పరి గడ్డ సర్పంచ్ చందు నాయక్,చిలకమర్రి సర్పంచ్ రవీందర్ రెడ్డి, రాజు, హైదర్ గోరి తదితరులు పాల్గొనారు.

# తెలంగాణ ఉద్యమకారుడు తాల్లూరి లక్ష్మయ్యకు నివాళులర్పించిన నెక్కొండ మండల మాజీ పిఏసిఎస్ చైర్మన్ మారం రాము.



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 16:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు తాళ్లూరి లక్ష్మయ్య , దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్న. నెక్కొండ మాజీ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, మరియు తాళ్లూరి నరసింహస్వామి, రావుల భాస్కర్ రెడ్డి, బొడ్డుపల్లి రాజు, డోలి రవి, ఎనకంటి కృష్ణ, కానుకుర్తి శ్రీనివాస్, మహమ్మద్ వలి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనం సన్నిహిక సమావేశం

**తొలి అక్షరం/గంగాధర ఏప్రిల్ 16:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని ఘర్షకుర్తిలో ఈ రోజున హిందూ సమ్మేళనం సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా కమిటీ గౌరవ సలహా దారుడిగాశ్రీ చిందం అంజనేయులు గర్శకుర్తి గ్రామ సర్పంచ్ , గౌరవ అధ్యక్షులు శ్రీ కల్వకోట శ్రీనివాస్ రావు , అధ్యక్షులు శ్రీ కముటం నర్సయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ పల్ల మల్లిక్, కోశాధికారి, శ్రీ స్వాతి కళ్యాణ్ రామ్ మరియు గౌరవ సభ్యులు, ఆంజనేయులు తొమ్మిది గ్రామాల ఉపాధ్యక్షులు, సహ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను నియమించడం జరిగింది.

# 99 రూపాయలు ఇవ్వకుండా 99 రోజుల ప్రోగ్రాం పెడితే ఎలా..?

**కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ సర్పంచ్ పల్లివాడ**





**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 16:** 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం నందు జరిగిన సమావేశంలో టిఆర్ఎస్ సర్పంచులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రామన్నపేట మండలానికి కేంద్ర ప్రభుత్వం నిధులతో మహిళా సంఘం బిల్డింగులు వస్తే కేవలం అధికార పార్టీకి చెందిన సర్పంచులు ఉన్న గ్రామాల్లో నిధులు కేటాయించారు తప్ప ప్రతిపక్ష పార్టీలను టిఆర్ఎస్ సిపిఎం పార్టీలు గెలిచిన గ్రామాల్లో మహిళా సంఘం బిల్డింగులు కేటాయించకపోవడం చాలా విడ్డూరంగా ఉంది అని తెలిపారు. పెద్ద గ్రామ పంచాయతీలో అయినా వెల్లంకి సిరిపురం బోగారం ఇంద్రపాలనగరం పల్లివాడ లక్ష్మాపురం దుబ్బాక మునిపంపుల కుంకుడు పాముల గ్రామాలకు మొదటగా అధికారులు తీర్మానం కాపీ ఇవ్వవలసిందిగా కోరి తర్వాత ప్రతిపక్ష పార్టీలైన ఈ గ్రామాలకు నిధులు కేటాయించకపోగా తీర్మానం కాపీలు తీసుకొని ఎక్కడ పెట్టారో అర్థం కావడం లేదు. కేంద్ర ప్రభుత్వ నిధులు కేటాయించడంలో కూడా అధికారులు అలసత్వం వహించడం ఎలా సవతి తల్లి ప్రేమ చూపించడం ఎలా ఒక్కొక్క గ్రామంలో 30 నుంచి 100 సంఘాల పైన ఉన్నాయి ఉద్దేశపూర్వకంగా నిధులు కేటాయించకపోవడం మంజూరైన గ్రామాల అలాట్మెంట్ కాపీలు ఇవ్వమని అడగగా నేటికీ ఇవ్వకపోవడం చాలా విడ్డూరంగా ఉంది అని తెలిపినారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా 99 రూపాయలు ఇవ్వకుండా కార్యక్రమాలు చేయాలి అంటే ఎలా సర్పంచులుగా బాధ్యతలు తీసుకొని నాలుగు నెలలు అవుతున్న గ్రామపంచాయతీ కుర్చీలనుంచి మొదలు టేబుల్ ల వరకు సొంత ఖర్చులతో భరించడం విడ్డూరంగా ఉందని 15 ఫైనాన్స్లో వచ్చిన నిధులు 95% గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాలపై వెళ్లినవి అని తప్పకుండా జీతాలు ఇవ్వాలని 15 ఫైనాన్స్ యొక్క రూల్ అని అధికారులు తెలపడం చాలా విడ్డూరం. పల్లివాడ గ్రామపంచాయతీ 60 లక్షల కరెంటు బిల్లుతో ఉంది అని గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన వాటర్ ట్రాక్టర్ యొక్క ట్యాంకీలు శిథిలావస్థలో రావడం ప్రజలకు చావులకు బ్రతుకులకు సంబంధించిన వాటర్ సప్లై చేయాలి అన్న వాటి రిపేరుకు నిధులు లేకపోవడం చాలా విడ్డూరం అని గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని అధికారుల తీరు బిడ్డూరంగా ఉందని తెలిపినారు. ఇంద్ర పాలనగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్ మాట్లాడుతూ సమావేశంలో గ్రామంలో కరెంటు సంబంధించిన సమస్య ఉంది అని అధికారుల దృష్టికి తీసుకువచ్చినారు. అనంతరం గ్రామానికి సంబంధించిన ఐకెపి సెంటర్లలో ప్రారంభోత్సవానికి గ్రామ సర్పంచులను కూడా పిలవకపోవడం విడ్డూరంగా ఉందని గతంలో ఐకెపి సెంటర్కు కేటాయించిన స్థలాన్ని గ్రామంలో ఉన్న రైతులు అనుకూలంగా ఉంది అధికారులు మాత్రం అక్కడ ఉన్న వడ్ల కుప్పలకు డబ్బులు రావు అని తెలపడం విడ్డూరంగా ఉంది అని తెలిపినారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక గ్రామ సర్పంచికి తెలవకుండా స్పెషల్ అధికారి ఏ విధంగా లిస్ట్ ప్రిపేర్ చేస్తాడు అని అందుకు మేము సర్పంచ్లుగా ఎలాంటి బాధ్యతల్లో ఉండాలి అని ప్రశ్నించినారుతక్షణమే సంబంధిత అధికారి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ చైర్మన్గా గ్రామ సర్పంచ్ ఉంటాడని గ్రామంలో ఉన్న ప్రతి అంశానికి సర్పంచ్ ద్వారా అధికారుల దృష్టికి రావాలి తెలిపినారు. అనంతరం స్పెషల్ అధికారి మాట్లాడుతూ సర్పంచ్ల లకు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం నిధుల పైన రాష్ట్ర ప్రభుత్వ నిధుల పైన అధికారులు వివక్ష చూపకుండా అందరికీ సమానంగా పంచాలి అని అధికారులు జాగ్రత్తగా ఉండాలని తెలిపినారు. అనంతరం స్పెషల్ అధికారి ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకొని ఐకెపి సంబంధించిన అధికారిని ప్రశ్నించి తక్షణమే పరిష్కారం చూపాలని తెలిపినారు అధికారి మాట్లాడుతూ గ్రామానికి వెళ్లి ఎంక్వయిరీ చేసి రైతులకు అనుకూలమైన స్థలాన్ని కేటాయిస్తానని తెలిపినారు. మహిళా సంఘానికి సంబంధించిన బిల్డింగుల నిధులు ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపిక జరిగిందని తమ పరిధిలోకి రాని అంశమని తెలిపినారు. లక్ష్మాపురం సర్పంచ్ ఐకెపి సెంటర్ ఓపెనింగ్ కు పిలిచి తాను చేరేలోపే ఓపెనింగ్ చేశారని తెలిపినారు. బోగారం సర్పంచ్ మాట్లాడుతూ కోనూరు సాయికుమార్ గౌడ్ మాట్లాడుతూ ఐకెపి సెంటర్లలో ఓపెనింగ్ కార్యక్రమాకి గ్రామ సర్పంచిని పిలువకపోవడం చాలా విడ్డూరంగా ఉందని తెలిపినారు. మునిపంపుల గ్రామ సర్పంచి బొడ్డుపల్లి వెంకట్ మాట్లాడుతూ. రెండో విడత ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో సర్పంచుల యొక్క ప్రమేయం ఏమైనా ఉంటుందా అని ప్రశ్నించినారు. గత సంవత్సరం కాలం నుంచి పింఛన్లకు సంబంధించిన అర్హులైన ప్రతివారు ఆన్లైన్లో అప్లై చేసుకుని తమ దృష్టికి తీసుకువచ్చారని అట్టి పత్రాలను భద్రపరుచుటకు మీ దగ్గర ఏమైనా సమాచారం ఉందా అని ప్రశ్నించినారు. తక్షణమే సంబంధిత అధికారి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి గ్రామ సర్పంచే చైర్మన్గా ఉంటాడని ఆయన ఆధ్వర్యంలో మాత్రమే జరుగుతుంది అని పింఛన్లకు సంబంధించిన అంశం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వగానే తక్షణమే అమలు చేస్తామని అప్లై చేసిన ప్రతి వారి డాటా తమ దగ్గర భద్రంగా ఉంది అని తెలిపినారు. ఏది ఏమైనా 99 రోజుల ప్రణాళిక జరిగిన కార్యక్రమంలో ప్రతిపక్ష పార్టీలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేయడం కోసమేరుపు.

# సమసమాజ నిర్మాణానికి తొలి అడుగు

**నవ నిర్మాణ సారధి షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**కొందుర్గు మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**

**షాద్ నగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, ఎంపీడీవో, తహసిల్దార్ తదితర నేతలతో సమీక్ష**




**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 16:** నిరుపేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు, వారి విద్యా ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయికి చేర్చేందుకు షాద్ నగర్ నియోజకవర్గంలో ఒక బృహత్తర ప్రాజెక్టుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం అందరికీ తెలిసిందేనని అయితే ప్రతి ఒక్కరు ఈ నిర్మాణ పనుల్లో భాగస్వాములై బాధ్యతగా నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గంలోని కొందుర్గు గ్రామంలో సువిశాల విస్తీర్ణంలో రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులపై మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, ఎంపీడీవో అనురాధ, ఎమ్మార్వో అజమ్ అలీ, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి మల్లేష్, మండల నాయకులు గోవర్ధన్, కాంట్రాక్టర్ విక్రమ్, స్థానిక నాయకులు కుమార్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంద్రాతి బాలరాజు గౌడ్, పార్లమెంటరీ నాయకుడు పురుషోత్తం రెడ్డి, సర్పంచ్ పురుషోత్తం రెడ్డి తదితరులు ఎమ్మెల్యే శంకర్ వెంట సమీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. నియోజకవర్గ విద్యా చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుందనీ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా శంకుస్థాపన చేసి ఈ ప్రాంత అభివృద్ధికి బాటలు వేశారని గుర్తు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఓ మినీ యూనివర్సిటీగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కాబోతుందని అన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించి నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తను తెలియజేయాలని కోరారు. ఇదంతా మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. ప్రస్తుత గురుకుల వ్యవస్థలో ఒక్కో సామాజిక వర్గానికి ఒక్కో పాఠశాల ఉండగా, ఈ ఇంటిగ్రేటెడ్ సమీకృత విధానం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులందరూ ఒకే ప్రాంగణంలో, ఒకే గొడుగు కింద చదువుకోనున్నారనీ వివరించారు. ఇది విద్యార్థుల్లో కుల వివక్షను కూడా రూపుమాపుతుందని ఆశభావం చేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు అయితే తల్లిదండ్రులపై విద్యా ఆర్థిక భారం కనుమరుగు అవుతుందని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో నాణ్యమైన విద్య కోసం పేద తల్లిదండ్రులు తమ స్తోమతకు మించి అప్పులు చేసి ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారనీ ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ అందుబాటులోకి వస్తే, రూపాయి ఖర్చు లేకుండా అత్యున్నత స్థాయి బోధన, భోజన, వసతి సౌకర్యాలు లభిస్తాయన్నారు. ఇది వేలాది కుటుంబాలకు ఆర్థికంగా పెద్ద ఊరటనివ్వనుందనీ నవ నిర్మాణ సారథి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.

# దళిత మహిళపై దాడిచేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య మాదిగ డిమాండ్ చేశారు
- సంఘటన స్థలాన్ని స్థానిక డిసిపి సందర్శించాలి
- షాద్ నగర్ ఏసిపి ప్రత్యేక చొరవ తీసుకోవాలి



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 16:** జిల్లెడు చౌదరి గూడ మండల పరిధిలోని ఎదిర గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది ఓదళిత మహిళపై కొందరు వ్యక్తులు అమానుషంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన స్థానికంగా ఆందోళనకు గురి చేసింది మహిళ అని కూడా చూడకుండా కర్కాశంగా వ్యవహరించిన దుండగులపై అటెండ్ మర్డర్ మరియు ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసులను నమోదు చేసి నిందితులను తక్షణమే రిమాండ్ చేయాలని బాధితురాలుకు తక్షణ సహాయం కింద పది లక్షల రూపాయలు ఇచ్చి ప్రభుత్వం వారి కుటుంబానికి రక్షణ కల్పించి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే పోలీస్ శాఖవారు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు పెట్టి నిందితులకు కఠిన శిక్షలు వేస్తేనే భవిష్యత్తులో దళితులపై ఇలాంటి దాడులు జరగకుండా ఉంటాయని తెలియజేస్తూ షాద్ నగర్ డిసిపి, ఏసిపి ప్రత్యేక చొరవ తీసుకొని నిందితులను తక్షణమే కఠినమైన శిక్షలు వేస్తేనే మహిళా బాధ్యతరాలకు తగిన న్యాయం జరుగుతుందని సింగపాగ జంగయ్య మాదిగ తెలిపారు. సంఘటన స్థలాన్ని వారు ప్రత్యేకంగా సందర్శించాలని జంగయ్య డిమాండ్ చేశారు.

# మడిపల్లికి మరో చారిత్రాత్మక ఘటం

- మడిపల్లి సర్పంచ్ ఆంగోత్ అనూష -వినోద -లోక్ నాయక్.




**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని మడిపల్లి గ్రామపంచాయతీకి చారిత్రాత్మమైన అయినటువంటి ఘట్టాలు జరుగుతున్నాయి. సౌత్ సెంట్రల్ రైల్వే సహకారంతో 40 లక్షల నిధులతో 500 మీటర్ల సైడ్ డ్రైనేజ్ మరియు 16 ఫీట్ల వెడల్పు 10 ఇంచుల మందంతో సిసి రోడ్డు నిర్మాణం. ప్రారంభించిన మడిపల్లి సర్పంచ్ ఆంగోత్ అనూష వినోద్ లోక్ నాయక్ రానున్న భవిష్యత్ కాలంలో అన్ని రకాల మౌలిక వసతులతో పట్టణాలను తలదన్నెలా మహా నగరం తరహాలో రూపుదిద్దనున్న మడిపల్లి. రైల్వే అధికారులతో నిరంతర సంప్రదింపులతో సహకరించిన శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కి మరియు మడిపల్లి ప్రజల నిస్వార్థ మద్దతుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# వలసలు ఆగేనా?.. ప్రాణాలు కాపాడేనా?



**లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ సాధనకై ఏఐఎస్ఎఫ్ ఆకాష్ నాయక్ గళం**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 16:** జిల్లేడు చౌదరి గూడెం మా ప్రాంతం నుంచి వలసలు ఆగేది ఎప్పుడు?.. మా బిడ్డలు మృతదేహాలై తిరిగి రావడం ఆగేది ఎప్పుడు? అంటూ ఏఐఎస్ఎఫ్ నాయకుడు ఆకాష్ నాయక్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఉమ్మడి మహబూబ్నగర్ పెండింగ్ ప్రాజెక్టుల సంయుక్త కార్యాచరణ కమిటీ (జేఏసీ) బృందంతో కలిసి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించిన ఆయన, పాలకుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగునీరు లేకపోవడం, స్థానికంగా ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల గిరిజన తండాల నుంచి వేలాది మంది యువకులు ముంబై, పుణే వంటి మహానగరాలకు వలస వెళ్తున్నారని ఆయన పేర్కొన్నారు. అక్కడ ప్రమాదాలకు గురై కొందరు ప్రాణాలు కోల్పోయి, మృతదేహాలుగా స్వగ్రామాలకు చేరుతున్న ఘటనలు హృదయ విదారకమని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పూర్తయితేనే ఈ ప్రాంతానికి జీవం వస్తుందని, వలసలు తగ్గుతాయని ఆకాష్ నాయక్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్మిస్తామని చెప్పి ఆలస్యం చేయగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయిందని విమర్శించారు. బడ్జెట్లో నిధుల కేటాయింపులు లేకపోవడం, క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభం కాకపోవడం వల్ల ఈ ప్రాజెక్టు కేవలం ప్రకటనలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. జిల్లేడ్ చౌదరిగూడ, ఫరూఖ్నగర్ మండలాల ప్రజల సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి పరిపాలనా అనుమతులు (ప్రభుత్వ ఉత్తర్వులు) జారీ చేసి పనులు ప్రారంభించాలని, వలసలను నిరోధించేందుకు ప్రత్యేక ఉపాధి ప్రణాళికను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు తమ భేదాభిప్రాయాలను పక్కనపెట్టి ప్రాంత అభివృద్ధి కోసం ఐక్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. లేకపోతే, ఉమ్మడి మహబూబ్నగర్ పెండింగ్ ప్రాజెక్టుల సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో తండాల నుంచి 'జల పోరు'ను ఉధృతం చేస్తామని ఆకాష్ నాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు, స్థానిక గిరిజన యువత, రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు తాళ్లూరి లక్ష్మయ్యకి నివాళులు

- అర్పించిన నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి.



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు తాళ్లూరి లక్ష్మయ్య కీ నివాళులర్పించిన మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహాన్ బ్లాక్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు తాళ్లూరి లక్ష్మయ్య గారి దశ దిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహాన్ , బ్లాక్ అధ్యక్షులు నెక్కొండ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొణిజేటి బిక్షపతి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్, పత్తిపాక సర్పంచ్ లావుడ్య సామ్య పిట్టకాలబోడు తండా సర్పంచ్ సూర్య, మండల నాయకులు ఇదినూరి ప్రభాకర్, వీరస్వామి, బానోతు చిన్న, నెహ్రూ, నెక్కొండ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు భానోతు శ్రీకాంత్, ఈదూనూరి అశోక్ తదితరులు లక్ష్మయ్య చిత్రపటానికి పూలు వేసే నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ప్రజా పాలనపై మండల స్థాయి సమావేశం



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 16:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ లో భాగంగా రామన్నపేట మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయం నందు మండల స్థాయి సమావేశం జరిగినది ఈ కార్యక్రమానికి హాజరైన వివిధ శాఖల అధికారులు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలను వివిధ శాఖలకు సంబంధించిన అధికారుల ద్వారా తెలపడం జరిగినది. ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు సర్పంచులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వారు చేపట్టిన కార్యక్రమాల గురించి సభాముఖంగా వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా రామన్నపేట ఎంపీడీవో ఏ రాములు అధ్యక్షత వహించరు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి సాహితీ. తాసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి రామన్నపేట ఎస్సై డి. నాగరాజు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి ఎంఈఓ గవ్వజ్యోతి వివిధ శాఖల అధికారులు. అన్ని గ్రామాల సర్పంచులు అన్ని గ్రామాల సెక్రటరీలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# అండర్ గ్రౌండ్ నిర్మాణం






**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 17:**రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలోగత కొన్ని సంవత్సరాలనుండి సమస్య గా మారిన పశువుల దవాఖాన ముందు ఉన్న ప్రమాదకర డ్రైనేజీ,వడ్ల మార్కెట్ వద్దకు వెళ్లే రైతులకు వాహనాలకు ఇబ్బంది గా ఉండడం తో పాటు అనేక ప్రమాదాలు జరగుతున్న పరిస్థితి లను గుర్తించినసర్పంచ్ గర్ధాస్ విక్రమశాశ్వత పరిష్కారం కోసం సిమెంట్ పైపులు తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేసే పనుల ను ప్రారంభించారుఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వరికుప్పల స్వామి,పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు,వడ్లకొండ లక్ష్మి మల్లేశం,కంబాలపల్లి సత్తయ్య, నల్ల ఎల్లేష్,చిన్నలచ్చి శంకరమ్మ, రేపాక పారిజాత, కప్పల మంగమ్మ రాజుసీనియర్ నాయకులు మందడి విధ్యాసాగర్ రెడ్డి,కాటపల్లి యాదయ్య మాజీ సర్పంచ్,ఈర్లపల్లి మల్లయ్య,సింగణబోయిన గణేష్,మంటిలింగస్వామి, రాస వెంకటేష్, రవ్వ నర్సింహా, మందడి శ్రీధర్ రెడ్డి,సింగణబోయిన జంగయ్య, సింగణబోయిన సత్యనారాయణ, కంబాలపల్లి శ్రీశైలం, జిట్టబోయిన వెంకటేష్,నల్ల రామస్వామి,మాధం నగేష్, గర్ధాస్ వెంకటేష్, గడ్డం సాయి, గర్ధాస్ శ్రీకాంత్, గాడ్డుల సత్యనారాయణ, నల్ల శివయ్య,చిన్నలచ్చి చంద్రయ్య, మల్లెబోయిన గణేష్,రాజన్నగారి మురళి, నీరుడు వెంకటేష్,వడ్లకొండ బిక్షం,నీరుడు నరేష్,పంచాయతీ సిబ్బంది అమినొద్దిన్, నర్సింహా పాల్గొన్నారు

# తెలంగాణ ప్రజల ఆత్మ బలిదానాలు మీకు కనిపించటం లేదా?

- తెలంగాణపై కర్ణాటక ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన షాద్ నగర్ మాజీ జేఏసీ చైర్మన్ టి జి శ్రీనివాస్



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 16:** తెలంగాణపై కర్ణాటక ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను షాద్ నగర్ మాజీ జేఏసీ చైర్మన్ టి జి శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర విభజన ను భారతదేశము పాకిస్తాన్ విభజన తో పోల్చడం, తెలంగాణ ఏర్పాటు బిజెపి పార్టీ లో కొద్దిమంది నాయకులకు ఇష్టం లేనట్టుగా తెలుస్తుంది. ప్రధానమంత్రి కూడా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఎన్నోసార్లు వ్యతిరేకించారు. వారిని చూసి ఆ పార్టీ నాయకులు కూడా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వ్యతిరేకిస్తూ మాట్లాడడం చాలా దారుణం. విద్యార్థులు, ఉద్యోగస్తులు, సకల జనులు చేసిన పోరాటం వీరికి కనిపించకుండా పోవడం బాధాకరం అంటూ తెలంగాణ ప్రజల ఆత్మ బలిదానాలు మీకు కనిపించటం లేదా అని ప్రశ్నించారు. తేజస్విని సూర్య తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని షాద్ నగర్. మాజీ టీజేఏసీ చైర్మన్ టిజె శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం

**సురక్షిత ప్రయాణాలే అరైవ్ అలైవ్ కార్యక్రమం లక్ష్యం**

**అరైవ్ అలైవ్ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన**

**ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ డీజీపీ చారు సిన్హా**









**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** భీమారం సమీపంలోని కె ఎల్ ఎన్ ఫంక్షన్ హాలులో వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్,హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి,డాక్టర్ సత్య శారద,డిటిసి సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల బారీన పడకుండా ఉండేందుకు వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించేలా అవగాహన కల్పించడమే "అరైవ్ అలైవ్" కార్యక్రమం లక్ష్యమని రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (సీఐడీ),ఉమెన్ సేఫ్టీ వింగ్,యాంటీ కరప్షన్ బ్యూరో డైరెక్టర్ జనరల్,ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ డైరెక్టర్ చారు సిన్హా తెలిపారు. హనుమకొండ జిల్లా భీమారం పరిధిలోని కేఎల్ఎన్ ఫంక్షన్ హాలులో వరంగల్ పోలీస్ కమిషనరేట్,రవాణా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు భద్రతపై "అరైవ్ అలైవ్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ డీజీపీ చారు సిన్హా,వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్,వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభంలో రోడ్డు ప్రమాదాల కారణాలు,మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై వీడియోలు,స్కిట్లు ప్రదర్శించారు. ఈ సందర్భంగా రుత్విక్ అనే బాలుడు తన తండ్రి హెల్మెట్ ధరించకపోవడంతో జరిగిన ప్రమాదంలో మరణించారని చెప్పి అందరిని ఆలోచింపజేశాడు. ఈ సందర్భంగాఅడిషనల్ డీజీపీ చారు సిన్హా మాట్లాడుతూ, "అరైవ్ అలైవ్" కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తెలుసుకుని,ఇతరులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించడమేనని పేర్కొన్నారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సురక్షిత ప్రయాణం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. అతివేగం,అజాగ్రత్త డ్రైవింగ్ వల్ల తమతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని ప్రజల్లో అవగాహన పెరగాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలను బాధ్యతగా పాటిస్తే మనం మాత్రమే కాకుండా ఇతరులు కూడా సురక్షితంగా ఉంటారని పేర్కొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఈ కార్యక్రమం ద్వారా నేర్చుకున్న విషయాలను అడగగా,రుత్విక్‌తో పాటు పలువురు విద్యార్థులు,యువకులు స్పందిస్తూ ట్రాఫిక్ నియమాలు పాటించడం,ఓవర్‌టేకింగ్ చేయకపోవడం,ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం వంటి అంశాలను తెలుసుకున్నామని తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ...ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 13న "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని ప్రారంభించామని,18వ తేదీ వరకు ప్రజలు,యువత, విద్యార్థులు,ప్రైవేట్ బస్సు డ్రైవర్లకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, వారం రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,డ్రైవర్లకు కళ్లద్దాలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలతో చర్చలు జరుపుతున్నామని తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఇంట్లో తమ కోసం ఎదురు చూస్తున్న కుటుంబ సభ్యులను గుర్తుంచుకుని బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. పాఠశాలలు,మండల విద్యాధికారులతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు ఈ సందర్భంగా బహుమతులు అందజేస్తున్నామని చెప్పారు. మెడికల్ క్యాంపులు,హ్యూమన్ చైన్‌లు, పాఠశాలలు,కళాశాలల్లో కార్యక్రమాల ద్వారా ప్రజల్లో బాధ్యతాయుత డ్రైవింగ్ అలవాటు పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. చిన్నచిన్న జాగ్రత్తలతోనే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. జిల్లా రవాణాశాఖ అధికారి సురేష్ రెడ్డి మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం జనవరిలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నామని,"అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా కూడా రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా సురక్షిత రోడ్డు ప్రయాణం కోసం నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీల నిర్వహించగా ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను బహూకరించారు. పలువురు ద్విచక్ర వాహనదారులకు అతిథుల చేతుల మీదుగా హెల్మెట్లను పంపిణీ చేశారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని,ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా వ్యవహరిస్తామని కార్యక్రమానికి హాజరైన వాహనదారులు,బస్సు డ్రైవర్లు, సర్పంచులు,ప్రజలతో ప్రమాణం చేస్తూ ప్రతిజ్ఞ చేయించారు. సురక్షిత డ్రైవింగ్‌కు ఆదర్శంగా నిలిచిన ఉమ్మడి వరంగల్ జిల్లా డ్రైవర్లకు ప్రశంసాపత్రాలు,బహుమతులు అందజేసి సత్కరించారుఈ కార్యక్రమంలో డిసిపిలు ధార కవిత,అంకిత్ కుమార్,వరంగల్ ఏఎస్పి శుభం,ట్రైనీ ఐపీఎస్ మనీషా నెహ్రా,వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి,ఎంవిఐలు వేణుగోపాల్,శోభన్ బాబు, కిషోర్ బాబు,ఇతర అధికారులు,వివిధ సంస్థల వాహానాల డ్రైవర్లు,ప్రజలు సర్పంచులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పీఠంపై 'మానుకోట' బిడ్డ .. రాజ్యసభ సభ్యుడిగా వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

**భారత పార్లమెంట్‌లో ప్రతిధ్వనించిన తెలంగాణ గొంతుక: రాజ్యసభలో అడుగుపెట్టిన ప్రజానేత వేం**

**తెలంగాణ భవన్‌లో వేం నరేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించిన కాంగ్రెస్ నాయకుడు చిలువేరు సమ్మయ్య గౌడ్**

**కేసముద్రం నుంచి ఢిల్లీ దాకా జన జాతర.. దేశ రాజధానిలో కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు**

**సేవకు దక్కిన సమున్నత గౌరవం: అభివృద్ధి ప్రదాత ప్రస్థానంలో చారిత్రాత్మక మైలురాయి.**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 15:** దేశ రాజధాని నడిబొడ్డున మహబూబాబాద్ ఆత్మగౌరవ నినాదం మార్మోగింది. కేసముద్రం మట్టిలో పుట్టి, ప్రజా సమస్యలే ఊపిరిగా ఎదిగి, అంచెలంచెలుగా రాజకీయ శిఖరాలను అధిరోహించిన ధీశాలి, మాజీ శాసనసభ్యుడు, ముఖ్యమంత్రి రాజకీయ సలహాదారు లివేం నరేందర్ రెడ్డిలి నేడు రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. భారత ప్రజాస్వామ్య దేవాలయం సాక్షిగా ఆయన బాధ్యతలు స్వీకరిస్తుంటే, తెలంగాణ రాజకీయ యవనికపై ఒక అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. **అభివృద్ధి ప్రదాతకు నీరాజనం: చిలువేరు సమ్మయ్య గౌడ్** ఈ చారిత్రక వేడుక సందర్భంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో పండుగ వాతావరణం నెలకొంది. సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత, జిల్లా కాంగ్రెస్ అగ్ర నాయకుడు లిచిలువేరు సమ్మయ్య గౌడ్‌లి తన అభిమాన నాయకుడిని కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు..నరేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేస్తూ తన గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ వేం నరేందర్ రెడ్డి కేవలం ఒక పేరు కాదు, అది ఒక నమ్మకం..కేసముద్రం అభివృద్ధికి నిరంతరం పరితపించే ఆయన వ్యక్తిత్వం,నమ్మిన నాయకత్వం కోసం నమ్మకంగా పనిచేసే పట్టుదలే నేడు ఆయనను దేశ అత్యున్నత సభలో అడుగుపెట్టేలా చేశాయి..మహబూబాబాద్ గడ్డ రుణం తీర్చుకునేందుకు ఆయనకు దక్కిన సమున్నత గౌరవం ఇది.. జాతీయ స్థాయిలో మన ప్రాంత సమస్యలను వినిపించే ఒక ధీర గొంతుక రాజ్యసభలో ప్రతిధ్వనించబోతుండటం మనందరికీ గర్వకారణం," అని సమ్మయ్య గౌడ్ కొనియాడారు. తమ ప్రియతమ నాయకుడి ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని కళ్లారా చూసేందుకు మహబూబాబాద్, కేసముద్రం మరియు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి కాంగ్రెస్ సైన్యం పోటెత్తింది. వేలాదిగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలతో ఢిల్లీ వీధులు కిక్కిరిసిపోయాయి. 'మన నరేందర్ రెడ్డి.. మన గర్వం' అంటూ చేసిన నినాదాలు ఢిల్లీ కోటను తాకాయి. తమ నేత జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించబోతుండటంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అట్టడుగు స్థాయి నుంచి అగ్రస్థాయి వరకు నరేందర్ రెడ్డి సాగించిన ఈ రాజకీయ ప్రయాణం ఒక అద్భుత కావ్యం. ఈ రోజు ఆయన రాజ్యసభ సభ్యుడిగా అడుగుపెట్టడం తెలంగాణ రాజకీయ చరిత్రలో, ముఖ్యంగా మహబూబాబాద్ గడ్డపై ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోనుంది.



# మహిళల సాధికారతే లక్ష్యం: దివ్య దేవరాజ్







## గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం: ఎమ్మెల్యే శంకర్

**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 16:** మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిని ఆర్థికంగా బలపడేలా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం "99 రోజుల ప్రజా పాలనప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ దివ్య దేవరాజ్ తెలిపారు. షాద్‌నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన మండల స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలను ఆర్థికంగా ఎదిగేలా చేయడానికి ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే తెలంగాణలో 558 మండలాల్లో మహిళలను బస్సుల యజమానులుగా మార్చినట్లు తెలిపారు. బస్సుల కొనుగోలు లేదా కాంట్రాక్టు ప్రక్రియ ఖర్చుతో కూడుకున్నదని, అందుకే మహిళలకు ఆ బాధ్యతలు అప్పగించి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు కూడా మహిళలకు అందజేస్తున్నట్లు వివరించారు. మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తూ మూడు నెలల్లో 8,000 భవనాలు నిర్మించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాల్లో మహిళలు తమ హక్కుల కోసం ముందుకు రావడం మహిళా చైతన్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని, 15వ ఆర్థిక సంఘం నిధులను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. **అసెంబ్లీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం.ఎమ్మెల్యే శంకర్** ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... మహిళల సాధికారత, గ్రామీణాభివృద్ధి విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకుని గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని, మిగతా ఇళ్లను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.ప్రజా పాలనలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలో విజయవంతంగా కొనసాగుతోందన్నారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డు అభివృద్ధి చెందడం తన లక్ష్యమని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఆర్డీవో సరిత, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, కమిషనర్ సునీత రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొందుర్గులో సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా టి. విక్రమ్ రెడ్డి





**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 16:** కొందుర్గు మండల సర్పంచుల సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గంగన్నగూడ గ్రామ సర్పంచ్ టి. విక్రమ్ రెడ్డిని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా సర్పంచులందరూ సమిష్టిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా గోపాల్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా బోయ అశోక్ (పర్వతాపూర్), కార్యదర్శిగా చర్లగూడ శారద నర్సింలు (లాలాపేట్) బాధ్యతలు స్వీకరించారు. కోశాధికారులుగా రాజు, పత్తి శ్రీశైలం, జ్యోతి నియమితులయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పసుపుల అనుష అమరేందర్ రెడ్డి, బేగరి రమేష్, మల్లని యాదయ్యలను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూడతనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. మండల అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేస్తానని, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, జాంగిర్, పద్మా రెడ్డి, టి. కృష్ణారెడ్డి, రవి, రమేష్, జ్యోతి, శ్రీనివాస్ రెడ్డి, జంగమ్మ, శేఖర్ రెడ్డి, యాదయ్య, యాదమ్మ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# వెంకటేష్ మృతికి సంతాపం

- కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**తొలి అక్షరం /నర్సింహులపేట, ఏప్రిల్ 16 :** నర్సింహులపేట మండలంలోని కౌసల్య దేవి పల్లి గ్రామానికి చెందిన చాగంటి కలమ్మ కుమారుడు చాగంటి వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు అన్నంగి నరేష్ హరిచందన్ --(మాజీ వార్డ్ మెంబర్, కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు) మృతుని కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు అయిన భార్య మంజుల, తల్లి కలమ్మ, కుమారుడు రిషిలను ఓదార్చి, వారి కుటుంబానికి ఆర్థికంగా తోడ్పడేందుకు 60 కిలోల బియ్యం మరియు రూ. 2,000 నగదును అందజేశారు. ఈ సహాయం ద్వారా కుటుంబానికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాసమళ్ళ మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు గండి వెంకన్న, రాయపాటి లింగ రెడ్డి, కొల కృష్ణ, కొత్త మదు, ఎర్పుల యాకయ్య, ఎర్పుల రాజు, వార్డ్ మెంబర్లు ఎర్పుల ప్రశాంత్, ఎర్పుల కిరణ్, అలాగే ఎర్పుల దుబ్బ వెంకన్న, ఎర్పుల ఉప్పలయ్య, ఎర్పుల నారాయణ, ఎర్పుల శ్రీను, ఎర్పుల పటేల్ వెంకటయ్య, ఎర్పుల మల్లయ్య, గండి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో ఇంటి మీద (టెర్రస్‌పై) లేదా బయట నిద్రించే సమయంలో దొంగతనాలు..

- నివారించేందుకు వలిగొండ పోలీస్ సూచనలు




**తొలి అక్షరం/వలిగొండ, ఏప్రిల్ 16: వేసవి కాలం భద్రతా సూచనలు** 1. రాత్రి నిద్రించే ముందు ఇంటి ప్రధాన తలుపులు, కిటికీలు బిగించి పెట్టాలి. 2. టెర్రస్‌పై నిద్రిస్తే మెట్లు/ప్రవేశ మార్గాలకు తలుపు వేసి తాళం పెట్టాలి. 3. ఇంటి బయట సరిపడా లైటింగ్ ఉండేలా చూడాలి చీకటి ప్రదేశాలు లేకుండా చూడండి. 4. మొబైల్ ఫోన్లు, నగదు, బంగారం వంటి విలువైన వస్తువులు బయట ఉంచకండి. 5. అపరిచిత వ్యక్తులు ఇంటి పరిసరాల్లో తిరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. 6. గ్రామ రక్షక దళాల సభ్యులు రాత్రి పహారా నిర్వహించాలి.గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు/వాహనాలపై నిఘా ఉంచాలి.పోలీసులతో సమన్వయం చేసుకుని సమాచారం వెంటనే చేరవేయాలి.ప్రజల్లో భద్రతపై అవగాహన కల్పించాలి7. ఇంటి చుట్టూ ఉన్న గోడలు, గేట్లు సరిగా ఉన్నాయో పరిశీలించం డి. 8. అవసరమైతే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి. 9. రాత్రి సమయాల్లో అనుమానాస్పద శబ్దాలు వినిపిస్తే బయటకు ఒంటరిగా వెళ్లకుండా జాగ్రత్త పడండి. 10. అత్యవసర పరిస్థితుల్లో ౖ112ౖ లేదా పోలీస్ స్టేషన్‌కు కాల్ చేయండి. మీ భద్రత మీ చేతుల్లోనే ఉంది. జాగ్రత్తగా ఉండండి, సురక్షితంగా ఉండండి. యుగేందర్ వలిగొండ SI 8712662484, 8712662810

# తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలు... పాదపూజతో విలువల పాఠం

**వెల్ జర్ల పాఠశాలలో ఘనంగా పాద పూజ కార్యక్రమం**

**విద్యకు విలువలు జతైతేనే భవిష్యత్ బలంగా ఉంటుంది.**

**గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్ స్పష్టం**




**తొలి అక్షరం/షాద్న గర్, ఏప్రిల్ 14:** ఆధునిక కాలంలో మారుతున్న జీవనశైలిలో విలువలు కనుమరుగవుతున్నాయనే ఆందోళనల మధ్య, వెల్ జర్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఒక ఆదర్శ కార్యక్రమానికి వేదికైంది."తల్లిదండ్రులను మించిన దైవం లేదు" అనే సందేశాన్ని ప్రతీ విద్యార్థి మనసులో నాటేలా గురువారం తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.ఎల్. ఇమాన్యుయల్ ఆధ్వర్యంలో నిర్వహించిన.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవం కలిగిన పిల్లలే భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలు కేవలం పాఠ్యాంశాలు నేర్పే స్థలాలు కాకుండా, మనిషిని మంచి మనిషిగా తీర్చిదిద్దే పుణ్యక్షేత్రాలుగా మారాలని సూచించారుఈ కార్యక్రమంలో స్కూల్ క్లస్టర్ ఇన్‌చార్జి, హైస్కూల్ హెడ్‌మాస్టర్ సుఖేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... విద్యార్థులకు విలువల ప్రాముఖ్యతను వివరించారు. ప్రధానోపాధ్యాయులు ఇమ్మానుయేల్ మాట్లాడుతూడమా పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య అందించడమే మా ప్రధాన లక్ష్యం.చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను కలగలిపి పిల్లలను సమగ్ర వ్యక్తిత్వంతో తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలు ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా అభివృద్ధి చెందుతున్నాయని, మెరుగైన మౌలిక వసతులు, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం అందుబాటులో ఉన్నాయని చెప్పారు. తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు గురుకులాల్లో 90 శాతం ఉత్తీర్ణత సాధించడం తమ బోధనకు నిదర్శనమని గర్వంగా పేర్కొన్నారు.మా పాఠశాలలో చేర్పించండిడ మీ పిల్లల ఉజ్వాల భవిష్యత్తుకు బీజం నాటుతామనిస్పష్టం చేశారు తల్లిదండ్రులను ఆహ్వానిస్తూ... విద్యతో పాటు మంచి సంస్కారం అందించడంలో తమ పాఠశాల ప్రత్యేకతను వివరించారు.సమావేశంలో విద్యార్థులు తల్లిదండ్రుల పాదాలకు నమస్కరిస్తూ వారి ఆశీస్సులు పొందిన క్షణాలు అక్కడి వాతావరణాన్ని భావోద్వేగభరితంగా మార్చాయి.ఈ కార్యక్రమం ద్వారా చిన్నారుల్లో కృతజ్ఞతాభావం, గౌరవం, సంస్కారం పెంపొందుతాయని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు.విద్యకు విలువలు జతైతేనే భవిష్యత్ బలంగా ఉంటుందని ఈ వేదిక ద్వారా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎం సి చైర్మన్ శ్యామల, డిప్యూటీ సర్పంచ్ వెంకటేష్ యాదవ్, వార్డ్ సభ్యులు వెంకటయ్య నాయక్, లావణ్య దేవేందర్, తుప్పరి వనజాకుమార్, తుప్పరి రమేష్, కావాలి లక్ష్మయ్య, దొడ్డి లక్ష్మీ రవీందర్, బీఎస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ (అడ్వకేట్), తుప్పరి యాదగిరి, బైండ్ల మల్లేష్, జంగారి వరప్రసాద్, జంగారి చరణ్, కావాలి జంగయ్య, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళపై దాడి కేసులో నలుగురు అరెస్ట్...రిమాండ్‌కు తరలింపు



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 16:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరిగూడ మండలం ఎదిర గ్రామంలో దళిత మహిళపై జరిగిన దాడి కేసులో పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వారిని గురువారం కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు.గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శోభమ్మపై ఇటీవల దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన జిల్లేడు చౌదరిగూడ పోలీసులు దర్యాప్తు చేపట్టి, మైలారం అంజయ్య, అతని కుమారుడు మైలారం బంధయ్య, వడ్డే నవీన్, మొగులయ్యలను అదుపులోకి తీసుకున్నారు. ఘటన అనంతరం పరారయ్యే ప్రయత్నంలో ఉన్న నిందితులను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసులో పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడంతో పాటు ఎస్సీ అట్రాసిటీ చట్టం కింద కూడా కేసు నమోదు చేసినట్లు షాద్‌నగర్ ఏసీపీ ఎస్. లక్ష్మీనారాయణ వెల్లడించారు. దాడిలో ఉపయోగించిన కర్ర, తాడు, పైపు వంటి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుల్లో వడ్డే నవీన్‌పై ప్రత్యేకంగా ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.గురువారం నిందితులను షాద్‌నగర్ కోర్టుకు తరలించగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవని, ఇలాంటి ఘటనలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇదిలా ఉండగా, దాడిలో గాయపడిన శోభమ్మ ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు.

# ప్రజా పాలనపై మండల స్థాయి సమావేశం

**తొలి అక్షరం/నర్సింహులపేట ఏప్రిల్ 16:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ లో భాగంగా నర్సింహుల పేట మండల కేంద్రంలో ఉన్న రైతు వేదిక కార్యాలయం నందు మండల స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన వివిధ శాఖల అధికారులు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలను వివిధ శాఖలకు సంబంధించిన అధికారుల ద్వారా తెలపడం జరిగినది. ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు సర్పంచులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వారు చేపట్టిన కార్యక్రమాల గురించి సభాముఖంగా వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా నర్సింహులపేట ఎంపీడీవో రాధిక అధ్యక్షత వహించరు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి . శ్రీమన్నారాయణ తహసిల్దార్ రమేష్ బాబు, ఎంపీఓ కిన్నెర యాకయ్య, ఎంఈఓ రామ్మోహన్ రావు వివిధ శాఖల అధికారులు. అన్ని గ్రామాల సర్పంచులు అన్ని గ్రామాల సెక్రటరీలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# అరైవ్ అలైవ్' అజాగ్రత్త డ్రైవింగ్‌కు బ్రేక్ వేయండి

● మద్యం సేవించి వాహనం నడపవద్దు ● ట్రాఫిక్ నియమాలు పాటించండి ● సురక్షితంగా ఇంటికి చేరండి: డీసీపీ శిరీష



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 16:** నేడు షాద్‌నగర్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో షాద్‌నగర్ డీసీపీ శిరీష గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ బస్వం అప్ప, వైస్ చైర్మన్ అందె మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,షాద్‌నగర్ పట్టణ ఎస్.హెచ్.ఓ కె. సీతారాం మరియు ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీసీపీ గారు మాట్లాడుతూ, తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమం గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం రోడ్డు ప్రమాదాలను తగ్గించి, అమూల్యమైన ప్రాణాలను రక్షించడం అని ఆమె తెలిపారు.అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, అజాగ్రత్తగా డ్రైవింగ్ చేయడం మరియు ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు.ఇంటి నుండి బయటకు వెళ్లిన ప్రతి ఒక్కరూ సురక్షితంగా తిరిగి తమ ఇంటికి చేరుకోవాలనేదే 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ముఖ్య లక్ష్యమని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, తద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# హన్మకొండలో తెలంగాణ జాగృతి సన్నాహక సమావేశం వైభవంగా

● ముఖ్యఅతిథిగా డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్

● పార్టీ ఆవిర్భావానికి దిశానిర్దేశం జిల్లా శ్రేణుల్లో నూతన జోష్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 15:** హన్మకొండలో తెలంగాణ జాగృతి నూతన పార్టీ ఆవిర్భావాన్ని పురస్కరించుకుని సన్నాహక సమావేశం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సమావేశం హన్మకొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించబడింది. జిల్లాలో పార్టీ బలోపేతం, విస్తరణపై కీలక చర్చలు సాగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ హాజరై, పార్టీ లక్ష్యాలు, సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన మార్గదర్శకత్వం అందించారు. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు పార్టీని బలంగా నిలబెట్టేందుకు సమగ్ర వ్యూహాలను వివరించారు.పార్టీ అభివృద్ధిలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని, ప్రజల సమస్యలను అజెండాగా తీసుకుని ముందుకు సాగాలని శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు. ప్రజలకు చేరువగా ఉండే రాజకీయాలు మాత్రమే విజయాన్ని అందిస్తాయని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశం హన్మకొండ జిల్లాలో తెలంగాణ జాగృతి కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపి, పార్టీ ఆవిర్భావానికి బలమైన పునాది వేసినట్లు కనిపించింది.

# సంసారం సుఖదుఃఖాల సింఫనీ



సంసారం అంటే
కేవలం ఒక ఇల్లు కాదు
మనసుల మధ్య నడిచే
అదృశ్యమైన అనుబంధాల ఆలయం
ఉదయపు కిరణాల్లో ఆశలు మొలిచే వేళ,
సాయంత్రపు చీకట్లలో అలసటలు కరిగే వేళ,
ఒక చిరునవ్వు చాలు
రోజంతా నిండిన బాధలను మరిచిపోవడానికి
అమ్మ ఒడిలో ఆప్యాయతకు అర్థం,
నాన్న అడుగుల్లో బాధ్యతకు రూపం,
భార్యభర్తల మధ్య చిన్న మాటలే
అయినా
ప్రేమను మరింతగా ముడిపెడతాయి
సంఘర్షణలు వస్తాయి గాయాలు చేస్తాయి,
కానీ ఆ గాయాలే బంధాలను బలపరుస్తాయి,
క్షమించుకోవడం నేర్పే చోటే
సంసారం అనే పవిత్రమైన బంధం
కన్నీటి చుక్కల్లోనూ
ఆశలు మెరుస్తాయి,
నవ్వుల వెనుకనూ కథలు దాగుంటాయి,
జీవితం అనే పుస్తకానికి
సంసారం ప్రతి పేజీగా మారుతుంది
చివరికి
మనసు అలసిపోయినప్పుడు ఆశ్రయం అయ్యేది,
జీవితం గెలిచినప్పుడు పంచుకునేది
అదే మన సంసారం మన ప్రపంచం

– రచన: తాడూరి సంపత్
సీనియర్ రిపోర్టర్

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాలలో రీడింగ్ ఫెస్టివల్

**తొలి అక్షరం/పరకాల,ఏప్రిల్ 16:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాలలో గ్రంథాలయ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రీడింగ్ ఫెస్టివల్ మరియు పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి సంతోష్ కుమార్ పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తూ పుస్తక పఠనం అనేది నిత్యజీవితంలో భాగం కావాలని నిరంతర పుస్తక పఠనం వలన మేదోశక్తి మరియు పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, సమాజంలోని వివిధ అంశాల పట్ల అవగాహన పెరుగుతుందని, ప్రయాణంలో ప్రతి ఒక్కరూ ఒక పుస్తకాన్ని చదవటం అలవాటు చేసుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి పేర్కొన్నారు. గ్రంథాలయ శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ రాజేశ్వర్ కుమార్ మాట్లాడుతూ కళాశాల గ్రంథాలయంలో మీకు ఇష్టమైన అంశంపై ఏదో ఒక పుస్తకాన్ని ఎంచుకొని ప్రతినిత్యం కనీసం 10-15 నిమిషాలైనా పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని,



ప్రతి పుస్తకం ఒక మంచి స్నేహితుడిని పరిచయం చేస్తుందని, పుస్తకాలు మానసిక ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రతను పెంచుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల గ్రంథాలయంలో నిర్వహించిన పుస్తక ప్రదర్శనలో వివిధ సబ్జెక్టులకు సంబంధించిన పుస్తకాలను, పోటీ పరీక్షలకు ఉపయోగకరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచారు. అధ్యాపక బృందము మరియు విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఫైర్ స్టేషన్ పరకాల ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు

# ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యం

**తొలి అక్షరం/పరకాల,ఏప్రిల్ 16 :** ఫైర్ స్టేషన్ పరకాల ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. 1944 ఏప్రిల్ 14న ముంబై నౌకాశ్రయంలో జరిగిన భయానక అగ్ని ప్రమాదంలో వీరమరణం పొందిన 66 మంది అగ్నిమాపక సిబ్బందిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఈ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతోంది.ఈ సందర్భంగా స్టేషన్ ఫైర్ ఆఫీసర్ వి. భద్రయ్య మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కార్యాలయాలు, వ్యాపార సంస్థలు, గ్రామీణ ప్రాంతాలలో అవగాహన సదస్సులు, మాక్ డ్రిల్స్



నిర్వహిస్తూ విద్యుత్ భద్రత, ఎల్పీజీ వినియోగం, గ్యాస్ లీకేజీ నివారణ, అగ్ని ప్రమాద సమయంలో పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరంగా సూచనలు అందిస్తున్నామని చెప్పారు.ఏప్రిల్ 14 నుండి 20 వరకు జరుగుతున్న ఫైర్ సర్వీస్ వీక్ వారోత్సవాలలో భాగంగా గురువారం పరకాల పట్టణంలోని సగర వీధి కాలనీలో కరపత్రాల పంపిణీ చేసి, గోడలకు పోస్టర్లు అంటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఇండ్లలో జరిగే గ్యాస్ ప్రమాదాలు, షార్ట్ సర్క్యూట్ సమయంలో ఎలా స్పందించాలో వివరించారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ వి. భద్రయ్య, ఎల్ఎఫ్ఎఫ్ పి. కృష్ణ కుమార్, జి. గణేష్ (ఎఫ్ఎఫ్టి), సిహెచ్. దిలీప్ (ఎఫ్ఎఫ్), డి. రాజేంద్రప్రసాద్ (ఎఫ్ఎఫ్) పాల్గొన్నారు.


# చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారి

**రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి: అడిషనల్ ఎస్పీ సదానందం**

**తొలి అక్షరం/ములుగు, ఏప్రిల్ 16:** ప్రజల సురక్షిత ప్రయాణం లక్ష్యంగా ములుగు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "Arrive Alive" రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారుల కోసం ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు.ములుగు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు 150 మందికి పైగా ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లు మరియు ఇతర వాహనదారులు పాల్గొన్నారు. అనుభవజ్ఞులైన కంటి వైద్యులు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించి, చూపు సమస్యలు ఉన్న వారికి తగిన సూచనలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు మరియు మందులు పంపిణీ



చేశారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ సదానందం మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు ఎప్పుడు ఎలా జరుగుతాయో ముందుగా అంచనా వేయలేమని, అందుకే నివారణ చర్యలు అత్యంత ముఖ్యమని తెలిపారు. చిన్న చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు కారణమవుతాయని, అలాంటి ఘటనల వల్ల కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందని హెచ్చరించారు. ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.సుదూర ప్రయాణాలు చేసే



లారీ, బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. స్పష్టమైన చూపు లేకపోతే ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సూచికలు మరియు ముందున్న వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలకు దారితీసే అవకాశముందని తెలిపారు. అందువల్ల ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సదానందం తో పాటు డీసీఆర్‌బీ డీఎస్పీ కిషోర్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. సురేష్, ఎస్సైలు ఉపేందర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


# 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు శ్రీకారం





● సంక్షేమ పథకాలపై మండల స్థాయి సమీక్ష ● పథకాల అమలు పై అధికారుల వివరాలు ● సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

**తొలి అక్షరం/కల్లూరు, ఏప్రిల్ 16 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై అధికారులతో సమీక్షించారు. గురువారం రైతు వేదనంగా ఏర్పాటు చేసిన అధికారుల సమీక్ష సమావేశం ఎం.పి.డి.ఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ సమావేశంలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ



సంక్షేమ పథకాలపై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, సన్నరకం వరి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, మహిళా శక్తి, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డుల వంటి పథకాల అమలు స్థితిని సంబంధిత శాఖల అధికారులు వివరించారు. ప్రజలకు ఈ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సూచించారు. అలాగే 99 రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టబోయే కొత్త కార్యక్రమాలపై కూడా చర్చ జరిగింది. అల్పాహార పథకం, కుటుంబ జీవన బీమా, ఇంటర్మీడియట్ వరకు మధ్యాహ్న భోజనం, వికలాంగ విద్యార్థులకు వాహనాలు, పంటల మార్పిడి, సేంద్రీయ వ్యవసాయం వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, మండల ప్రత్యేక అధికారి పుష్పలత, ఎం.ఆర్.ఓ బ్రహ్మేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారిని రూప, ఎం.ఈ.ఓ ప్రత్తిపాటి నివేదిత, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.